
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 20, జనవరి 2025 | 16 పేజీలు



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి

-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

2వ పేజీలో...



## అభివృద్ధి, సంక్షేమంతో.. ప్రగతిలో ముందుకు


- అన్ని గ్రామాలకు రోడ్లు, సాగు, తాగునీరు అందించడమే లక్ష్యం
- అన్ని మౌలిక వసతులతో నిర్మించి పేదలకు మోడల్ కాలనీ ఇండ్లు పంపిణీ
- భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త**

అభివృద్ధి, అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రగతిలో ముందుకు వెళుతుందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో ఐటిఐ కళాశాల భవన శంకుస్థాపన, మండలంలోని లింగగిరి, అమరవరంతోపాటు చౌటపల్లిలో పలు రహదారుల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో రూ.14 కోట్లతో ఐటిఐ కళాశాలను నిర్మించి ఇందులో 216 మంది విద్యార్ధులకు,

## నేడు నల్గొండ జిల్లాలో మంత్రి పర్యటన

### నగల్, తిప్పర్తి, నల్గొండ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త జనవరి 19**

నల్గొండ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు శ్రీనివాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించ నున్నారు. ఉదయం 07.30 గంటలకు హైదరా బాద్ నుంచి బయలుదేరి ఉ. 9.45 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం గ్రామానికి చేరుకోనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.ఉ. 10.15 గంటలకు దర్వేశిపురం గ్రామంలో కొత్తగా ఎన్నికైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయించనున్న మంత్రిఉ. 11.45 గంటలకు అనంతరం

8వ పేజీలో...

## కొత్తకార్డులు కొందరికే

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 69,623 కుటుంబాలకు కులగణన సర్వేను ప్రామాణికంగా తీసుకుని గుర్తించడం జరిగిందని సదరు లబ్దిదారుల వివరాలను క్షేత్రస్థాయిలోని అధికారులకు అందజేసి ఒడపోత కార్యక్రమానికి జిల్లా అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 16,474 మంది రేషన్‌కార్డు లేని కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని సదరు జాబితాలను వెల్లడించారు. అదే నల్గొండ జిల్లాలో 27,573, సూర్యాపేట జిల్లాలో 25,376 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు సమగ్ర కుటుంబసర్వేను గుర్తించడం జరిగిందని అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా గత సంవత్సరం నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా సుమారుగా 2,97,000ల కుటుంబాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం వెల్లడించిన 16,474 రేషన్‌కార్డుల్లో 6 మున్సిపాలిటీ పరిధిలో 2796 కుటుంబాలకు, 17 మండలాల పరిధిలో 13,678 కుటుంబాలకు రేషన్‌కార్డులు లేనట్లు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా అతి తక్కువ రేషన్‌కార్డు లేని కుటుంబాలు యాదగిరిగుట్ట మండలాన్ని గుర్తించగా

- ప్రజాపాలన దరఖాస్తులు పక్కకు
- అర్హులకు దక్కని చోటు
- గ్రామాల్లో తొలగని ఆందోళనలు
- కులగణన సర్వేనే ప్రమాణికం
- గ్రామసభల్లో నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధం అవుతున్న లబ్ధిదారులు
- సాగదీతకే పరిమితమైన సవరణలు





**భువనగిరి, ప్రభాతవార్త :**

దశాబ్దాల తరబడి నుంచి ఊరిస్తూ వచ్చిన రేషన్‌కార్డుల మంజూరు ప్రయోజనం కొందరికే ప్రయోజనం చేరే అవకాశాలు జిల్లాలో కనిపిస్తున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి లబ్ధిదారుడికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం భావించిన ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల్లో అనేకమంది లబ్ధిదారులు తెల్లకాగితాలపై రేషన్‌కార్డుల కోసం అధికారులకు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ... గత 2023 డిశంబర్ 28 నుంచి 2024 జనవరి 06 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా ప్రజాపాలన పేరిట స్వీకరించిన ధరఖాస్తుల్లో రేషన్‌కార్డు లేని లబ్ధిదారులందరూ ధరఖాస్తులు చేసుకున్నా ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన జాబితాలో చోటు దక్కలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. గత ఐదారేళ్ళుగా అనేకమంది లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో తమ కుటుంబసభ్యుల వివరాలను అదనంగా చేర్చాలని, దొర్లిన తప్పులను సరిచేయాలని మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్న సవరణలు సాగదీతతకే పరిమితమవుతున్నాయే తప్ప పరిష్కార మార్గానికి నోచుకోకుండా పోయిందని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొందరికే కొత్త కార్డులు

**(మొదటి పేజీ తరువాయి..)**

అత్యధిక రేషన్‌కార్డు లేని వలిగొండ మండలం రేషన్‌కార్డు మంజూరు జాబితాలో చోటు దక్కిం ది. వాస్తవంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకం గా యేండ్ల తరబడి నుంచి రేషన్‌కార్డుల కోసం నిరీక్షణలు చేస్తున్న నిరుపేదలను అక్కున చేర్చు కోవడానికి రేషన్‌కార్డుల మంజూరుకు పచ్చజెండా ఊపిన జాబితాలో అర్హులైన లబ్ధిదారుల కుటుం బాల పేర్లు భారీ సంఖ్యలో గల్లంతయ్యాయి. ప్రభుత్వం ఒకవైపు దిద్దుబాటు చర్యల్లో భాగంగా ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో రేషన్‌కార్డు లేని లబ్ధిదా రులందరూ ఈ ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదా రులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇస్తున్నా గ్రామాల్లోని అలజడి మాత్రం తొలగిపోవడం లేదు. ఇప్పటికైనా ప్రజాపాలన పేరిట ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా స్వీకరించిన ధరఖాస్తులతో పాటు రేషన్‌కార్డులు లేని లబ్ధిదారులు చేసుకున్న ధరఖాస్తులను ప్రస్తుతం గ్రామాల్లో వెల్లడించిన జాబితాలతో పాటు వాటిని పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రేషన్‌కార్డు మంజూరు జాబితాలో ఏ మేరకు చోటు కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆదివారం పాలకీడు మండలంలో జాన్‌పాడు దర్గా సందర్శించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులను మరిచిందని ఇప్పుడు మేము 40 లక్షల మందికి మేలుజరిగెలా రేషన్ కార్డులు అందిస్తున్నమని ఈ కార్యక్రమం జనవరి 26 న మొదలై అర్హులైన చివరి వ్యక్తి వరకు కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. 90 లక్షల రేషన్ కార్డులకు ద్వారా 2 కోట్ల 81 లక్ష మందికి 6 కేజీల బియ్యం చొప్పున అందించామని గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులతో చర్చించి నిర్ణయించామని ఇది చరిత్రలోనే నిలిచిపోయేటట్లుగా అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. జాన్ పాడ్ దర్గా అంటే తమకు భక్తి భావాలు ఎక్కువ ప్రీతి అని ఈ గ్రామవాసి మల్లయ్య గారు గతంలో నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు రోడ్డు వేయాల్సిందిగా అడగగా శాసనసభ్యుల నిధులతో రోడ్డు వేయడం జరిగిందని ఈ జాన్పాడుదర్గాకు దేశ దేశాల నుండి రాష్ట్రాల నుండి హిందువులు ముస్లింలు లక్షలాదిమంది తమ మొక్కులను తీర్చుకుం టారని, గతంలో జాన్పాడు దర్గా అభివృద్ధి కొరకు నిధులు మందూరు చేయడం జరిగిందని, మరల ఉరుసు ఉత్సవాలకు అభివృద్ధి కొరకు 1 కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. జాన్పాడుకు సబ్స్టేషన్, రోడ్లు, నీటివసతి, అలాగే త్వరలో ప్యాసింజర్ రైలు నడిచే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. జాన్పాడ్ దర్గా ఉర్సు కొరకు ముందుగా వచ్చి ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు మరిన్ని సేవలందించడానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. జాన్పాడు లిఫ్ట్ కు జవహర్ జాన్పాడు లిఫ్ట్ గా నామకరణం చేసినట్లు మంత్రి తెలిపారు. జోహార్ జానపాడు లెఫ్ట్ కు 173 కోట్లు మంజూరు చేయడం జరిగిందని దీని ద్వారా 5,650 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. పంపు హౌస్ పనులు జరుగుతున్నాయని ఈ లిఫ్టు కొరకు 34 ఎకరాలు భూసేకరణ పూర్తయిందని 2 కోట్ల 59 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ లిఫ్టు ద్వారా జాన్పాడు, కోమటి గూడెం, చెరువు తండా, అలింగాపురం, రాఘవాపురం, లింగం పాడు తండా 10 గ్రామాలకు నీటి వసతి కల్పించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బెట్ట తండా లిఫ్ట్ కొరకు భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక పంపవలసిందిగా ఎస్ఎస్సి రమేష్ కి మంత్రి ఆదేశించారు. బెట్ట తండా జాన్పాడు లిఫ్టులు ఎండాకాలంలో పూర్తి కావాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. చెక్ డాములు కట్టేటప్పుడు దిగువ ప్రాంతంలో కట్టే విధంగా చూడాలని ఇంజనీర్లకు మంత్రి తెలిపారు. పాలకీడు మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వక్ఫోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, ఇరిగేషన్ ఎస్సీ రమేష్ ,డిటిడిఓ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శంకర్, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో ప్రగతిలో ముందుకు

**(మొదటి పేజీ తరువాయి..)**

అలాగే రూ.40 కోట్లతో పనులు జరుగుతున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 274మంది విద్యార్థులకు సాంకేతి క శిక్షణ అందించి వారికి విద్యా,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఐటిఐ కళాశాలలో ఎలక్ట్రిషియన్, సివిల్ డ్రాఫ్ట్‌మెన్, డీజిల్ మెకానిక్, వెల్డ్ంగ్ ట్రేడ్ వంటి 5 రకాల విభాగాల్లో విద్యార్థులకు శిక్షణతోపాటు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెం టర్ ద్వారా విభిన్న సాంకేతిక శిక్షణ కోర్సులు నేర్పించి ఈ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువకు తెస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ జూనియర్,డిగ్రీ కళాశాలలకు రూ.12కోట్లు మంజూరు చేసి కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పేద విద్యార్థులకు నాణ్యమైన బోధన కోసం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని గడ్డిపల్లిలో రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అన్ని మౌలిక వసతులతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జనవరి 26 తర్వాత అర్హులై న వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. 90లక్షల మందికి రేషన్‌కార్డులు ఇచ్చి వాటి ద్వారా 2 కోట్ల 81మందికి 6 కేజీల బియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాలు అభివృద్ధి పట్టించుకోలేదని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి వి క్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులతో తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధిని చేస్తూ ప్రజల మద్దతుతో మ రింత ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావలసిన రహదారులను నిర్మిస్తున్నామని, లింగగిరి- కల్మల్‌చెరువు, అమరవరం-అ లింగాపురం, చౌటపల్లి-మేళ్లచెరువులను కలుపుతూ చక్కని బిటి రోడ్లను త్వరలో నిర్మాణం కోసం శ oకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ కాలనీ ఇండ్లను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించి రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులతో ఇండ్లు నిర్మించి అర్హులైన పేదలకు రాజ కీయ పార్టీలకతీతంగా అర్హులైన వారికి ఇండ్లు అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 సంక్షేమ పథకాలకు ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి రేషన్‌కార్డులు, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా వంటి పథకాలు అందించేందుకు సర్వే నిర వ్రహిస్తునా ్నమని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామసభల్లో తెలియజేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేయని వారు గ్రామ సభల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమి లేనికూలీలు అనగా ఉపాధిహామీలో కనీసం 20 రోజులపాటు పని చేసిన వారు అర్హులన్నారు. జనవరి 26 నుంచి 4 సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్అండ్‌బి ఈఈ సీతారామయ్య,డీఈ పిచ్చయ్య,ఆర్డీవో వి.శ్రీనివా సులు, హౌజింగ్ డీఈ రమేష్, తహసిల్దార్ నాగార్జునరెడ్డి,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, డీఎస్‌పి శ్రీధర్‌రెడ్డి,సిఐలు రజితారెడ్డి, జి.చరమందరాజు,ఎస్ఐ జి.ముత్త య్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి,దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,యరగాని నాగన్నగౌడ్, సాముల శివారెడి ్డ,గల్లా వెంకటేశ్వర్లు, నిజాముద్దీన్,గెల్లి రవి,కౌన్సిలర్లు,ఇ తర నాయకులు పాల్గొన్నారు.



# వినియోగదారుల నమ్మకాన్ని కాపాడండి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త**

వ్యాపారాన్ని పూర్తిగా లాభాపేక్షతోనే కాకుండా వినియోగదారుల నమ్మ కాన్ని కాపాడుతూ వారికి నాణ్యమైన మెరుగైన సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ నగల వ్యాపార సంస్థ లలిత జ్యువెల్లరి 58వ షాపును సంస్థ చైర్మన్, డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బంగారు నగల కొరకు ఇతర నగరాలకు పట్టణాలకు వెళ్లకుండా మిర్యాలగూడ పట్టణంలో వినియోగదారుల సౌకర్యార్థం ప్రముఖ నగల వ్యాపార సంస్థ లలిత జ్యువెల్లరిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాణిజ్య వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో వినియోగదారుల అభివృద్ధికి అనుగుణంగా నమ్మకంతో కూడిన వ్యాపారం చేయాలన్నారు. అనంతరం సంస్థ చైర్మన్, డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నగల విక్రయాలలో పారదర్శకతను పాటిస్తూ వినియోగదారులను వ్యాపార ప్రకటనలతో ఎలాంటి గందరగోళానికి గురి చేయకుండా నాణ్యమైన నగల విక్రయాలకు లలిత జ్యువెలరీని కేరాఫ్‌గా మార్చుమన్నారు. అతి తక్కువ తరుగుతో మార్కెట్ ధరలకు అనుగుణంగా నగలను విక్రయిస్తామని, తాము విలువలతో కూడిన వ్యాపారం చేయడంతోనే నగల వ్యాపారంగంలో తమను నెంబర్ వన్‌గా నిలిపిందన్నారు. బంగారు నగలపై 2శాతం తరుగు, వజ్రావర్ణాలపై క్యారెట్‌కు 6000 తగ్గింపు అందిస్తున్నామన్నారు. ఫ్రీ బుకింగ్ పథకం అమలు వల్ల ఒకసారి నగదు చెల్లించి 11 నెలల తర్వాత ఒక్క శాతం కూడా తరుగు లేకుండా ప్రజలు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. తమ వ్యాపార ప్రకటనలో తరచూ ఉచ్చరించే డబ్బులు ఎవరికిఊరికే రావు అనే డైలాగుతో వినియోగదారులను ఉత్సాహపరిచారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎలి యాస్, దేశిడి శేఖర్‌రెడ్డి, జాని, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, టూటౌన్ సిఐ నాగార్జున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:**

ఆదివారం పోచంపల్లి మండలం లోని దేశముఖ్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలి స్తున్న తీరును కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివి ధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా నిర్దే శిత గడువు లోగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాల న్నారు.సర్వే నెంబర్ లో రైతులకు సంబదించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుక ున్నారు. అందించిన సర్వే నెంబర్ లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా చూసి పలు సూచనలు చేశారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్ లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసా గుతుందని తెలిపారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను కూ డా పరిశీలించడం జరుగుతుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుంది అన్నారు.గ్రామ సభలో, వార్డులో, ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడ పరిశీ లించి అర్హు లకు రేషన్ కార్డులు జారీ చేయడం జరుగ ుతుందన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

బూసిరెడ్డిపాండురంగారెడ్డి



**పెద్దవూర జనవరి 19 ప్రభాతవార్త** క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. తంగేళ్ల తండా, సుద్దబావి తండా గ్రామాల యువకులకు ఆదివారం క్రికెట్ కిట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అందజేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం తంగిళ్ళ తండా, సుద్దబావి తండా గ్రామ యువకులు అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్లు అంద జేయడం జరిగింది.పాండురంగా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ,యువకులు క్రీడల్లో రాణించాలని కోరారు.క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని అన్నారు.ఈ కార్య క్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి,జినకల యాదయ్య,బనావత్ శ్రీను నాయక్, శ్రీధర్, వంశీ,గిరీందర్,సింహాద్రి, జైరాం, దత్తు, రంగస్వామి, సాయి చరణ్,సాయి,చందులాల్,పాండు, అఖిల్,రాజశేఖర్, సురేష్, చంద్రు, శరత్, శివ, వెంకటేష్, విజయ్, వినోద్,రంగరాజ్,నాగులు మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాటి రామకృష్ణ మృతి బాధాకరం

... మర్రు పాండురంగారావు



**చింతపల్లి జనవరి 19 ప్రభాత వార్త:** గార్లపాటి రామకృష్ణ మృతి బాధా కరమని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్గొండ మేనేజర్ మర్రు పాండురంగారావు అన్నారు. చింతపల్లి మండలం, నెల్వ లపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి రామకృష్ణ ఇటీవల మృతి చెందారు. మృతిని కుటుంబ సభ్యులను ఆదివారం పాండురంగారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.మృతిడి భార్య కు వెయ్యి రూపాయలు,25 కిలోల బియ్యం ను ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయిన కూడా ఈవిధంగా ఆర్థిక సహాయం చేస్తు ప్రజల మన్ననలను పొందుతున్నారు.వారి వెంట నేల్వలపల్లి మాజీ ఉప సర్పంచ్ పొలాగోని వినోద్ గౌడ్ ,పల్లె జగత్ రెడ్డి,పబ్బతిరెడ్డి అంజి రెడ్డి,గూడూరు సత్తి రెడ్డి,గార్లపాటి వెంకటయ్య, తదితరులు వున్నారు.

## 71వ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పురుషులు, జట్టు ఎంపిక



నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 1971వ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పురుషులు మరియు జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.భూలోకరావు మరియు కర్రయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .అనంతరం మాట్లా డుతూ అంతర్ జిల్లా రాష్ట్ర స్థాయి పురుషుల ల సీనియర్ కబడ్డీ జట్టును ఈనెల 22వ తేదీన గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామం లో మధ్యాహ్నం 1 గంటలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పురుషుల విభాగంలో 85 కేజీలు, ఉండాలన్నారు. ఎంపికైన జిల్లా పురుషుల కబడ్డీ జట్టును వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఆదిలాబాద్ లో నిర్వహించే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ గా కర్ణకంటి కిరణ్

నియామక పత్రాన్ని అందజేసిన బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి



**కొండమల్లేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా నల్గొండ పట్టణంలో బీసీ భవన్లో ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దేవరకొండ నియోజక వర్గం కన్వీనర్ గా కర్ణకంటి కిరణ్ గారిని అధికారికంగా నియ మించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్ళని గెలి పించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ... బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు ,మల్లేష్ గౌడ్, పరమేష్, నక్క వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

## ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు

*కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త:*



ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం లోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు 75వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరసున ధరించి మేళతాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఇటు వంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. హజరత్ ఖజా గరీబ్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు షేక్. భాజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పాబుద్దీన్, కర్రి. సుబ్బారావు,దేగ. శ్రీధర్, సిపిఎం నాయకులు ముత్యాలు,ఎమ్మెల్సీ నాయకులు ఏపూరి రాజు, దర్గా ముజావర్ కాజా, బచ్చు అశోక్, అలీ భాయ్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల్లో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**అనంతగిరి జనవరి 19 ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వ కొత్త రేషన్ కార్డులు జారిలో అవకతవకలు లేకుండా అధికారులు పారదర్శకంగా అర్హులను గుర్తించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆ గ్రామ యువకులు ఓ ప్రకటన ద్వారా కోరారు. ఏళ్ల తరబడి కొత్తగా పెళ్లయిన యువకులకు కొత్త రేషన్ కార్డులు లేకపోవ డంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందులో అందుకోలేకపోతున్నామని అన్నారు.సోషల్ మీడియాలో కొత్త రేషన్ కార్డుల లీస్ట్ లో ప్రభుత్వ ఉద్యోగులు,భూస్వాముల పేర్లు ఉండటంతో యువకుల్లో కలవరం మొదలైంది ఏళ్ల తరబడి ఆశగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు కలగానే మిగిలిపోయింద అనే ఆలోచనలో పడ్డారు. అర్హులకు రేషన్ కార్డులు మంజూరులో జాప్యం జరగకుండా అధికారులు పూర్తి సర్వే చేసిన తర్వాతే రేషన్ కార్డులు జారీ చేయాలని. శీలం సైదులు బుడిగ వెంకటేష్ తదితరులు కోరారు..

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

*పెద్దవూర జనవరి 19 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ సమీపం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన నిమ్మల సతీష్ శ్రీ/ల లక్ష్మయ్య అను అతను మునలమ్మ చెట్టు గ్రామం నుంచి పెద్దవూర వైపు తన గిళి05నిలి9972 బండి పై పెద్దవూరకు వస్తుండగా మార్గమధ్యంలో జంక్షన్ సమీపంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ దగ్గర్లోకి వచ్చేసరికి అదే సమయంలో హాలియా వైపు నుండి వస్తున్న లారీ సిమెంట్ లోటుతో ఉన్నదానీ డ్రైవరు తన లారీ ను అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి సదరు సతీష్ ని వెనకనుంచి ఢీ కొట్టడం జరిగింది. ఇట్టి ప్రమాదంలో లారీ టైర్లు సతీష్ కుడి చేయి పైనుంచి వెళ్లడంతో కుడి చేయి పూర్తిగా నుజ్జునుజ్జుగా అయిపోయింది. అటుగా వెళుతున్న వారు గమనించి 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా అతన్ని చికిత్స నిమిత్తం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్తున్నట్లు తెలిసింది. అతని కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై వీరబాబు తెలిపారు.

## సమిష్టి కృషి తో మార్కెట్ అభివృద్ధికి కృషి

*కోదాడ జనవరి 19, ప్రభాతవార్త:*



పెద్దల సహకారం, సమిష్టి కృషితో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆశీస్సులతో ముందుకు సాగుతానని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ ఎస్ కే బషీర్ లు అన్నారు. ఆదివారం మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ ఎస్.కె బషీర్ లు నూతనంగా ఎంపికైన సందర్భంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల అవసరాల నిమిత్తం కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ ఎస్. కే జబ్బర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఒంటి పులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, రావెళ్ళ కృష్ణారావు, నలజాల శ్రీనివాస్, , మందలపు శేషు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, చింత బాబు మాదిగ, కాజా గౌడ్, గంధం పాండు, బొలిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున సోమ వారం జరుగు ప్రజావాణి కార్య క్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజ లందరూ ఈ విషయాన్ని గమనించ గలరని కోరుతూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

*నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త*

గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అదించాలని గ్రామీణ వైద్యులకు రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్ సూచించారు.ఆదివారం రూరల్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు తాళ్ల పల్లి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ ..గ్రామీణ వైద్యులు లేకపోతే గ్రామాలలో ప్రజల ఆరోగ్యం పరిస్థితి పట్టించు కునే వారు ఉండరని అలాంటి సమయం లో ప్రజల ఆరోగ్య అవసరాని గ్రామీణ వైద్యులు ఆసరా చేసుకొని ప్రజలపై భారం మోపకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.కొత్తగా వస్తున్న హెచ్ ఎం పి వి వైరస్ పై ప్రజలకు అవగాహనా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కు మంచి వైద్యం అందిస్తే



ప్రజలు ఎప్పుడు వారి హృదయాలలో నిలుపుకుంటారని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రవిబాబు, మండల కార్యదర్శి ఉపేందర్, సైదులు, బడేమియా, వి.ఎల్.ఎన్ గౌడ్, నాగభూషణం, వివిధ మండలాల అధ్యక్షులు,సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన జనసేన పార్టీ



**అనంతగిరి జనవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొండ్రియల గ్రామానికి చెందిన వద్దబోయిన గోపికి జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తోట నవీన్ మాట్లాడుతూ వద్దబోయిన గోపి ఇటీవల మెడిసిన్ ఇన్ఫెక్షన్ తో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాడు.ఈ విషయం తెలుసు కొని గ్రామ జనసేన పార్టీ తరఫున 5000 రూపాయలు తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన్నట్లు ఆయన తెలిపారు.గోపికి చికిత్స నిమిత్తం ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపొంగు కిషోర్, నియోజక వర్గం ఉపాధ్యక్షులు యండ్రాతి గోపి,కిన్నెర ఉపేందర్, నాగరాజు, సందీప్, ధనరాజ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సహకారం అభినందనీయం



**కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త:** వాలీబాల్ క్రీడాకారులకు ఎన్.ఆర్.ఎస్ ఐఐటి ఫౌండేషన్ కళాశాల వారు సహకారం అభినందనీయమని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్కె బషీరుద్దీన్ లు అన్నారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో కళాశాల వారు అందించిన ఐదువేల విలువగల వాలీ బాల్స్ ను క్రీడాకారులకు అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ కు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జట్టు తరఫున కెప్టెన్ వహించిన తురక సాయి రాజును శ్యామ్. వెయిట్ లిఫ్టింగ్ లో ప్రథమ బహుమతి సాధించిన ఎస్ పవిత్రులను వీరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ఎన్ ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వేణుగోపాల్ మై హోం ఎస్టేట్ మేనేజర్లు చెరుకు అశోక్ విష్ణువర్ధన్ రావు ఎస్సై కె వెంకటేశ్వర్లు ఎస్.కె ఖలీద్ మంద శ్రీనివాసరావు సూర్య నారాయణ రావు పి కళ్యాణ్ క్రీడాకారులు పాల్గొన్నారు

# రైతు భరోసా అమలు చేయాలి

**మునగాల జనవరి 19 ప్రభాతవార్త** నిరుపేద కూలీలకు రైతు భరోసా అమలు చేయాలని సామాజిక కార్యకర్త మొలుగూరి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కూలీలకు గుర్తించి వారికి రైతు భరోసా పథకం కింద 12 వేల రూపాయలను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా గతంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన వ్యవసాయ కూలీలకు వేరే ఇతర కారణాల వల్ల వారి యొక్క జాబ్ కార్డును తొలగించడం జరిగిందన్నారు. ఆ జాబ్ కార్డు కూడా గుర్తించి వారికి ఈ పథకం కింద పరిగణిలో తీసుకోవాలన్నారు. అలాగే నిరుపేద వ్యవసాయ కూలీలకు కొత్త జాబ్ కార్డు మంజూరు చేసి వాళ్ళ కూడా ఈ పథకం కింద అర్హులుగా గుర్తించాలని ఆయన కోరారు.

# కబ్జా చేసిన భూమిని తిరిగి అప్పగించాలి

ఓ దళిత మహిళ రైతు రోదన



**అనంతగిరి జనవరి 19 ప్రభాత వార్త:** తండ్రి నుంచి వచ్చిన భూమిని కబ్జా చేసిన వ్యక్తుల నుండి తిరిగి తనకు అప్పగించాలని ఓ దళిత మహిళ 5 కలెక్టర్ ను వినతిపత్రం ద్వారా వేడుకుంది.వివరాలకు వెళితే మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మద్దెల సీతకు తన తండ్రి దోమల అచ్చయ్య 30 ఏళ్ల క్రితం చనిపోగా తదనంతరం తనపై వారసత్వంగా ఎకరం 18 కుంటలు భూమిని పట్టా చేయడం జరిగింద న్నారు. తన తండ్రి బ్రతికుండగా రాష్ట్ర ప్రభుత్వం సీలింగ్ పట్టా ద్వారా తనకు భూమిని అప్పగించినప్పటికీ గ్రామానికి చెందిన అగ్రకుల కుటుంబం తన తండ్రిని బెదిరింపులకు పాల్పడి సేద్యంకు అనుకూలంగా ఉన్న భూమిని కబ్జా చేసి వేరే భూమి తన తండ్రికి అప్పగించారని అట్టి భూమిని తనకు తిరిగి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు.దళితులపై ఇలాంటి దౌర్జన్యాలకి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకొని తమ న్యాయం చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

# ఉపాధి హామీ జాబ్ కార్డులను ఆన్లైన్లో స్పష్టంగా చేయాలి

*మునగాల జనవరి 19 ప్రభాతవార్త*



ఉపాధి హామీ జాబ్ కార్డులను ఆన్లైన్లో స్పష్టంగా నమోదు చేయాలని. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి (. అప్పారావు ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ నందు అకౌంట్స్ డేటా ఎంట్రీ పనుల ప్రోగ్రెస్ పై నివేదిక ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ సీడింగ్ బ్యాంక్ అకౌంట్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి గ్రామ సభల నిర్వహణ అధికారుల పని విధానంపై తగు సూచనలు జారీ చేసినారు. ఉపాధి హామీ పనులు అన్ని ప్రోగ్రెస్ లోకీ తీసుకోని రావాలని, ఉపాధి హామీ పథకం పనులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. గ్రామాలలో లో వున్న కూలీలకు అధిక సంఖ్యలో పనులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ శ్రీనివాసరావు. ఏపీ ఓ శైలజ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

*నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త*

పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభ కానున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. నవంబర్ మొదటి వారంలో ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ఉదయం పాఠశాల ప్రారంభ సమయానికి ముందు గంటసేపు ముగిసిన తర్వాత మరో గంట సేపు రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా టైం టేబుల్ ను ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, గురుకుల, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సైతం ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకుగాను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణను మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సిలబస్ డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేశారు. రివిజన్ చేస్తూ ప్రత్యేక తరగతుల్లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చేలా చూసి పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో లెక్చరర్స్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. 90 రోజుల ప్రణాళిక ప్రభుత్వ కళాశాలలో అమలు చేస్తున్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

*నడిగూడెం, జనవరి 19, ప్రభాతవార్త*




స్థానిక బస్టాండ్ లో ఆదివారం జరిగిన రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వ హించారు. ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ వెహికిల్ రైడర్స్ కి పలు సూచనలు చేశారు ముఖ్యంగా ట్రిబుల్ రైడింగ్ చేయవద్దు,మైనర్లకు వెహికల్స్ ఇవ్వవద్దు, మైనర్స్ కి వెహికల్ ఇచ్చినట్లయితే ఆక్సిడెంట్ అయితే మైనర్ స్ తో పాటు వెహికల్ ఇచ్చిన పేరెంట్స్ కూడా శిక్షారులు అవుతారని అన్నారు.హెల్మెట్ పెట్టుకుని బైక్ ని రైడ్ చేయాలని అన్నారు., డ్రంకెన్ డ్రైవ్ చేయకూడదు, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్లో పోలీస్ శాఖ పనితీరు గురించి పోలీస్ శాఖకు కావలసిన సూచనలు ప్రజల నుంచి రావాలని క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగింది ప్రజల యొక్క సలహాలు అభిప్రాయాలు పోలీసుల పనితీరు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని తెలపాలని అన్నారు.

# త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

**కోదాడ, జనవరి 19, ప్రభాతవార్త:** త్యాగరాజ స్వామి ఆరాధనోత్స వాల కార్యక్రమం ఆదివారం స్థానిక మేళ్లచెరువు కాశి నాదం ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వ హిస్తున్న కార్య క్రమంలో భాగంగా ముందుగా త్యాగ రాజస్వామి చిత్ర పటానికి పూలమాలలు



వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్సీ రంగా చార్యుల శిష్య ప్రశిష్య బృందంతే చేసిన గనకచేరి వీక్షకులను అల రించింది. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ సభ్యులు ఉషారాణి, రంగారావు, నిఖిల్, మధు వాణి, పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలి



**ఆత్మకూరు (ఎం) జనవరి 19 ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జర గనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపు నిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోనీ సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతు సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని,రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కుల,కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు.సిపిఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ అని నిరంతరం పేదలు,కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావం తో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు.ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామి కరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య ,వైద్యం సామాన్యు లకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు.ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ నెల 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లాలోని సీపీఎం నాయకులు,కార్యక ర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య,మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి,ఎస్.కె అహ్మద్,లింగారెడ్డి,జి.స్వామి,కె.సోమ్మయ్య ,కాల్వలరాములు,ఈ.కిష్టయ్య , బిక్షపతి,మొగిలిపాక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ పై అడవి పందుల బీభత్సం

## భయాందోళనలో రైల్వే కార్మికులు

## నైట్ డ్యూటీ చేసే పెట్రోలింగ్ మెన్ లను ఇద్దరిని కేటాయించాలని రైల్వే కార్మికుల డిమాండ్

**బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త :**

రైల్వే ట్రాక్ లపై అడవి మృగాల బీభత్సానికి రైల్వే కార్మికులు భయాందోళనకు గురవుతున్నారని, ఇప్పటికైనా నైట్ డ్యూటీ పెట్రోలింగ్ మెన్లను ఇద్దర్నీ కేటాయించాలని, లేనియెడల సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్సిఆర్ఎంయు) ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ ఘట్కేసర్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ఎర్రవెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే ట్రాక్ ను పరిశీలించే నైట్ పెట్రోలింగ్ మెన్ పొట్ట భరత్ కుమార్ శనివారం రాత్రి రైల్వే ట్రాక్ ను పరిశీలిస్తుండగా బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే ఎగువ లైన్ లో కిలోమీటర్ నెంబర్ 253/29 31, దిగువ లైన్ లో 23/28 32 వద్ద ఒక్కసారిగా అడవి పందులు దాడి చేయడంతో భయాందోళనకు గురై తప్పించుకోవడం జరిగిందని అతను తెలిపారు. ఆదివారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ ఘట్కేసర్ బ్రాంచ్



అసిస్టెంట్ సెక్రటరీ ఎర్రవెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారులను నైట్ పెట్రోలింగ్ మెన్లను ఇద్దరినీ కేటాయించాలని సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన కూడా ఇవ్వడం లేదని, మా యూనియన్ తరపున నైట్ పెట్రోలింగ్ మేన్లను ఇద్దని కేటాయించే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**బొమ్మలరామారం జనవరి 19 ప్రభాతవార్త**

: రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యోగ్యమైన భూములకు రైతు భరోసా వస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు కొండలు గుట్టలు రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు రోడ్లకు వాటికి రైతు భరోసా వర్తించదని సాగుకు చెయ్యటానికి వీలుగా ఉండే భూములకు మరియు సాగు చేయబడ్డ భూములకు రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు మండలంలో కొత్త రేషన్ కార్డులపై అపోహ పడద్దని ప్రజా పాలనలో గ్రామ సభలలో ఆన్లైన్లో ద్వారా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా ఇంటింటి సర్వేలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డు లేదని చెప్పగా అది కూడా దరఖాస్తు



లిస్టులో వచ్చాయని ఒక్క కుండు ఒక్క కుటుంబ సభ్యులే రెండు మూడు సార్లు అప్లై చేసుకోగా అలాంటి వారి లిస్ట్ కూడా రెండుసార్లుగా వచ్చిందని అన్ని స్క్రూటీని చేసి అర్హులైన అందరికీ ఆయన అన్నారు గ్రామసభల ద్వారా రైతు భరోసా లిస్టును తయారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో భువనగిరి ర ఆర్ డి వో యం కృష్ణ రెడ్డి యం ఆర్ ఓ శ్రీనివాస్ ఆర్ ఐ వెంకట్ రెడ్డి సిబ్బంది పలుగున్నారు.

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**బొమ్మలరామారం జనవరి 19 ప్రభాతవార్త :**

అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలనీ భువనగిరి ఆర్ డి వో కృష్ణ రెడ్డి అన్నారు ఆదివారం నాడు మండల కేంద్రంలోని సర్వే నెం 68,70 లను ఆర్డీవో పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ సాగుకు యోగ్యమైన విస్తీర్ణమునకు మాత్రమే రైతు భరోసా అలాంటి రైతు పట్టాదారులని గుర్తించి రైతు భరోసాకు జాబితా తయారు చేయాలని ఆదేశించారు అలా తయారు చేసిన లిస్టును గ్రామ సభలలో ఆమోదంపొందాలని అన్నారు రాళ్ళు గుట్టలకు లేఅవుట్లు,ప్లాట్లు ఉన్నవాటిని రైతు భరోసా నుండి తొలగించాలని ఆదేశించినారు.అర్హులైన వారికే రైతు భరోసా ఇవ్వాలని,అనర్హులకు ఏమాత్రం లబ్ధి చేయకూడ హెచ్చరించారు



రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహీల్దార్ పి.శ్రీనివాసరావు, ఏ ఓ దుర్గేశ్వరి,ఆర్ ఐ కే.వెంకట్ రెడ్డి, మండల్ సర్వేయర్ శ్రీనివాస్ ఏ ఇ ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన హోలీయ దాసరి నాయకులు

**బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సిలారపు రాజనర్సింహ ను ఆదివారం పోలియో దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టం టం జహంగీర్ ఆధ్వర్యంలో కలిసారు. ఈ సందర్భంగా హోలీయ దాసరి స్థితిగతులు, సంచార జాతులు ఎస్సీలలో మాల మాదిగ మినహా అత్యంత వెనుకబడిన 57 కులాల ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హోలియ దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి రేండ్ల శంకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తెల్కలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా విద్యార్థుల సమ్మేళనం

**భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త**

:క్రమశిక్షణకు, ఏకాగ్రతకు చిహ్నమైన శ్రీవాణి విద్యాలయంలో చదువుకోవడం విద్యార్థులకు గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి పట్టణం శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో



శ్రీ వాణి విద్యాలయం 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ వాణి విద్యాలయం స్వర్ణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రార్థన తో మొదలైన ఈ ఉత్సవాలు జాతీయగీతంతో ముగింపు పలికారు . వివిధ హోదాల్లో పనిచేసిన విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి, నేటి ఉపాధ్యాయులను, సిబ్బందిని, ఆయాలను ఘనంగా సన్మానించారు. శ్రీవాణి విద్యాలయం ఏర్పాటుచేసిన ఫౌండర్ కమిటీ సభ్యులతో పాటు నేటి అభివృద్ధి కమిటీ వారికి జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 15 వందల మంది విద్యార్థులు పాల్గొని చిన్ననాడు ఆడుకున్న గోటీలు, గిల్లి కామ నుండి క్రికెట్ ఆధునిక క్రీడల ఎగ్జిబిషన్ను పలువురిని ఆకట్టుకుంది. నృత్యాలతో ఆద్యాంతం సభా ప్రాంగణం మారుమోగిపోయింది. స్కూల్లో చేసిన సభా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ప్రతి ఒక్కరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాల తెలుగు మీడియం నుండి ఆంగ్ల భాష మీడియంలోకి దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,నిర్వాహకులు పడమటి జగన్ మోహన్ రెడ్డి, దొంత లక్ష్మణ్, మంచాల శ్యాం, గంజి రమేష్, కాచం రాము, పొద్దుటూరి నాగేందర్, బెలిదే గణేష్, కొలుపుల వివేకానంద, లక్కిరెడ్డి పూర్ణచందర్, శ్రీవాణి, శిరీష బాలాంబల్, సరిత, శారద, లలిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన కుమ్మరి దేవమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆమె కుటుంబానికి సంతాపాన్ని తెలిపి, ఆర్థిక సహాయని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు కట్ట ప్రభాకర్, కుమ్మరి శ్రీను, సురేష్ తదితరులు ఉన్నారు.



# వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్.

**మోత్కూర్ జనవరి 19 ప్రభాతవార్త**



ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం లాంటిది వార్తాపత్రికని ప్రజల మన్నులు పొందిన వార్త పత్రిక చిరస్థాయిగా నిలుస్తుందని తుంగత ుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు ఆదివారం మోత్కూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తీపి రెడ్డి సావిత్ర మేఘారెడ్డి ఇంట్లో వార్తా దినపత్రిక కాలమాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మారెడ్డి మిట్ట పురుషోత్తం రెడ్డి రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి మోత్కూర్ అడ్డ గూడూరు బి ఆర్ఎస్ మండలాధ్యక్షుడ పుణ్యబోయిన రమేష్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేంద్ర నాథ్ అయోధ్య జ్యోతి రాములు రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు కొండా సోమల్లు తీపి రెడ్డి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను గజ్జి మల్లేశం మేఘారెడ్డి మాజీ సర్పంచ్ బయ నీపిచ్చయ్య మాజీ వైస్ ఎంపీపీ పుష్పాక లక్ష్మి దబ్బెట్టి శైలజ కట్ట ఇంద్రజ్యోతి క్రాంతి కుమార్ రెడ్డి కూరెళ్ల పరమేష్ అన్నం దాస్ సాగరు పద్మా రెడ్డి మల్లం సైదులు పాల్గొన్నారు

# బిపిసీయల్ కంపెనీ మోసం చేసిందని యువ రైతు ఆవేదన

## ..నష్టపరిహారం ఇప్పించాలంటూ అధికారులను వేడుకోలు

**మునుగోడు జనవరి 19 ప్రభాతవార్త**

గ్యాస్ పైపు లైన్ మినహా మిగిలిన భూమికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన యువ రైతు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాడు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బోయ లింగ స్వామి ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిపిసియల్ కంపెనీ ప్రతినిధులు మునుగోడు తహశీల్దారు, ఎస్.ఐ, సి.ఐ లను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. తన తల్లి పేరిట కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధి సర్వే నెం.292లో ఎ.120 గుంటల భూమి కలదని. ఇట్టి భూమిలో నుండి తీశిదిలి గ్యాస్ పైప్ లైన్ వేయుటకు నోటీసు జారీ చేశారని తెలిపారు నిరక్షరయాసురాలైన మా తల్లితో సంతకం చేయించుకున్నారని పేర్కొన్నారు. పైప్ లైన్ పోయే భూమిని 10 ఫీట్ల వరకు ఫ్రీగా ఇస్తానని కంపెనీ వాళ్ళకు తెలిపామని .కానీ పైప్ లైన్కు ఇరువైపుల 60 ఫీట్లు వరకు ఎలాంటి పనులు చేసుకోవద్దని ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. బిపిసియల్ కంపెనీ వాళ్ళను ప్రశ్నించినందుకు నన్ను నా కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ లో ఉంచి అక్రమంగా పైపు లైన్ వేశారని వాపోయారు. భూసేకరణ చట్టంలో పెట్రోలియం పైప్ లైన్ కు భూసేకరణ అనేది ఏ చట్టంలో ఉన్నదని ప్రశ్నించారు. చట్టప్రకారం తీశిదిలి పైప్ లైన్ కంపెనీ రైతులందరిని మోసం చేస్తూ మార్కెట్ రేటు ప్రకారం రైతులకు



4రెట్లు ఇవ్వకుండానే పైపు లైన్ వేశారని ఇట్టి విషయంపై పూర్తి విచారణ జరిపి, రైతులందరికి సరైన నష్టపరిహారం చేకూరే విధంగా చేయాలని డిమాండ్ చేశారు .తీశిదిలి పైప్ లైన్ సిబ్బందికి ఏ ప్రాతిపదికన మునుగోడు మండల తహసిల్దార్ పోలీస్ రక్షణ ఇచ్చారో తెలుపాలని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో హైకోర్టు పిల్ దాఖలు చేసి న్యాయం పోరాటం చేస్తానని అన్నారు.




# రైతు భరోసా పై తవక్లాపూర్ లో సర్వే

**డిండి, జనవరి 19, ప్రభాతవార్త**



ఈనెల 26వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా పథకంపై మండల వ్యాప్తంగా సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు ఆధ్వర్యంలో మండలంలో టీంలుగా ఏర్పడి సర్వేను ఆయా గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని తవక్లాపూర్ లో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులుతోపాటు మండల వ్యవసాయ అధికారిని రెహానా, రెవెన్యూ సిబ్బంది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్చక హైందవ కేసరి పురస్కారం

**నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త**



తెలుగు సంస్కృతి సాహితీ సేవట్రస్ట్, ఆంధ్ర ప్రదేశ్ బుక్ అఫ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ చిట్టినగర్‌లో జరిగిన తమిళనాడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఒరిస్సా వివిధ రాష్ట్రాలు కలిసి నిర్వహించిన అంతర్జాతీయ స్థాయిలో వివిధ కళారంగాలు కూచిపూడి భారతనాట్యం అర్చక పౌరోహిత టివి సినిమా చిత్ర లుఖనంలో నిర్వహించిన పురస్కారాల కార్యక్రమంలో మండలంలోని మాండ్ర గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి అర్చకులు డా॥ఉత్తరపల్లి నరసింహచార్యులకు అర్చక పౌరోహిత్య రంగంలో చేస్తున్న కృషికి గాను అర్చక హైందవ కేసరి (సింహ) పురస్కా రంతో తెలుగు సంస్కృతి సాహితీ సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మెన్ డా॥ గౌరి శంకర్ శ్రీశ్రీశ్రీ శివస్వామి పీఠాదిపతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్సు మానేపల్లి నరసింహ స్వామి, కొండపి శ్రీ వెంకట గణేష్ బాబు సీనియర్ ఇంజనీర్, టిటిబిఎస్ హైద్రబాద్ అయోధ్య రామయ్య స్వర్ణ పాదాలుచేసిన డా॥ పిట్టంపల్లి రామలింగాచారి, బంగారు శ్రీనివాస్ విస్పోట్రస్ వ్యవస్థాపకులు పెరి మరియా ,పరాక్ కూచిపూడి నృత్య శాల హైదాబాద్ కైలిక నందిని, రంగ ప్రసన్నా కుమారి, శ్రీవల్లి ,మ్యూజిక్ అకాడమి మానేపల్లి భానుమూర్తి ,మాచరం నర్సింహ ,సాయి ,మూసోజు శ్రీనివాసాచారి ,సోప్పోజు కాళేశ్వర శర్మ ,వివిధ కళారంగాలలో అర్హులైన అర్చకులు పౌరోహితులు పిఠాదిపతులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు అంకితం అవుతా

## కండువా కప్పి పలువురిని పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, జనవరి 19, ప్రభాతవార్త:** దేవరకొండ నియోజకవర్గం నుంచి 30 వేలకు పైగా మెజార్టీ ఇచ్చిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితం అవుతానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో మండలంలోని శేరిపల్లి, దుబ్బ తండా గ్రామ పంచాయతీల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు బిఆర్ఎస్ ను వీడి స్వచ్ఛందంగా కాంగ్రెస్ లో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తొలి ఏడాది కాలంలోనే ప్రజా పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయకులు మారుపాకుల సురేష్ గౌడ్, తుల్చ నాయక్, శంకర్‌నాయక్, పాప నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు,

# సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా

**నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త**

జనమైత్రి ఫౌండేషన్ చతుర్ధ వార్షిక ఆత్మీయ సమ్మేళణ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ప్రజల్లో ఉంటూ అన్నదానం మరియు రక్తదానం సకాలంలో సమ కూర్చడంతో పాటు మరెన్నో సేవలను అందిస్తున్న ఎంపిక చెయగా అందులో భాగంగా మండలానికి చెందిన ఆపత్బాంధవ్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలను గుర్తించి ఆదివారం మిర్యాలగూడెం ఎస్‌వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉత్తమ అవార్డు పంక్షన్ లో ఆపత్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్,ఉపాధ్యక్షులు పొట్టపంగి గణేష్, జనరల్ సెక్రటరీ జక్కలి స్వప్న, జాయింట్ సెక్రటరీ బాజా అరుణ్, ట్రెజరర్ రామోజు శ్రీకాంత్, ఎక్స్‌క్యూటివ్ మెంబెర్ దూదిమెట్ల సాయి, వెంకట్, వినయ్, నిరంజన్ లకు జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్



ఆధ్వర్యంలో శాలువాతో సత్కారించి అవార్డును అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సంపూర్ణేష్ బాబు. జబర్దస్త్ కామిడీయన్ వాసు వన్స్ మోర్, 310 సార్లు రక్తదానం చేసి వరల్డ్ రికార్డు సృష్టించిన డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు

# లాప్‌టాప్ తిరిగిచ్చిన ఆర్‌టిసి అధికారులు

**నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త**



బస్సులో ప్రయాణిస్తూ తనకు సంబంధించిన బ్యాగును బస్సులోనే మరిచిపోయిన ప్రయాణీకు రాలికి బ్యాగును తిరిగి అందించారు ఆర్‌టిసి అధికారులు. ప్రయాణీకులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కె.అఖిల తండ్రి పుల్లారెడ్డి తన యొక్క బ్యాగు అందులో 73 వేల విలువగల ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగును సూర్యాపేట హైటెక్ బస్టాండ్ లో ఖమ్మం డిపోకు చెందిన బస్సులో మర్చిపోవడం జరిగినది. సూర్యాపేట డిఎం ఫోన్ ద్వారా సమాచారము అందుకొని నార్కట్‌పల్లిలో అట్టి బస్సుని ఆపి ఆ బ్యాగును సేకరించిన నార్కట్‌పల్లి డిపో అధికారులు సంబంధిత ప్రయాణీకురాలికి ఇట్టి సమాచారము తెలుపగా అఖిల నార్కట్‌పల్లికి వచ్చి తీసుకున్నది. తనకు ఎంతో విలువైన బ్యాగును తిరిగి అప్పగించిన ఆనందంతో అఖిల ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొండమల్లేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త**

:కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక విజయ మేరీ పాఠశాలలో 2000 2001 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు పూర్వ విద్యార్థి ప్రసాదు, నాగయ్య ,మల్లికార్జున్ ,కొండల్, జీవన్ సింగ్ ఆధ్వర్యంలో 20002001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తమ యొక్క తోటి స్నేహితుల తో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూలదండలు, శాలువాలతో ,సత్కరించి మెమొంటో లను అందజేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్స రాలకు మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో ఈ గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించు కోవడం, పాత రోజులను, సంతోషకరమైన, బాధా కరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరదారెడ్డి, జాజిరెడ్డి, అంజయ్య, జోసెఫ్, నర్సి రెడ్డి ఉపాధ్యాయు రాలు రజిని , వసంత, విజయలక్ష్మి మరియు పూర్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసూర్య సహస్రనామ స్తోత్ర పారాయణములు

**మేళ్లచెరువు జనవరి 19 ప్రభాతవార్త** స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామా లయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్య సహస్రనామ స్తోత్ర పారాయణ ములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య,బోరా రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన సంక్రాంతి క్రికెట్ పోటీలు

*చిట్యాల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :*


సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో గుండ్రాంపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గుండ్రాంపల్లి రాయల్ కింగ్స్ జట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఏపూర్ జట్టుకు రూ. 10,116 లు నగదుతో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన గుండ్రాంపల్లి రాయల్ కింగ్స్ జట్టుకు రూ. 5,116 లు నగదుతో పాటు ట్రోఫీని దాతలు, నిర్వాకులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమికి కుంగిపోకుండా గెలుపునకు నిచ్చెనగా మల్చుకునే నైపుణ్యం కేవలం క్రీడాకారుల్లో మాత్రమే ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. అనంతరం ట్రోఫీల దాత నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, ఏపూర్ మాజీ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దాత నక్కెర్తి



శ్రీనివాస్, చెరుకు రామలింగంలను శాలువాలతో సన్మానించారు. ప్రథమ, ద్వితీయ బహుమతుల దాతలు మైళ్ల పరమేష్, రామచంద్రంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకు శివ, పంతంగి వసంత్, చెరుకు సిద్దు, బండ నవీన్, యువకులు బొడిగె సాయి కుమార్ గౌడ్, నమ్ముల కిరణ్, మాయిని విక్రమ్, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్తమ్మ మృతదేహానికి నాయకుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నరసింహ గౌడ్ మాతృమూర్తి బత్తుల సత్తమ్మ శనివారం గుండపోటుతో మృతి చెందింది. ఆదివారం విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతురాలి కుమారుడు



నర్సింహాను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు తదితరులు ఉన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

*చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త*




సంగారెడ్డి లో ఈ నెల 25, నుండి 28 వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తెలిపారు. ఆదివారం మహాసభల గోడ పత్రికలను పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచకంగా ఈ నెల 25 న గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాసభల లో మిగతా మూడు రోజుల పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, పెర్కా శంకరయ్య, ఏళ్ల మారయ్య, పాలమాకుల అర్జున్ , నర్సింహా, వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన చేకూరి గణేష్ మాదిగ

*చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త*

హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ముద్దసాని కోదండరాంను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో తక్షణమే అమలయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్పందించి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మాచర్ల యాదగిరి మాదిగ ఉన్నారు.



## మీనమ్మకు ఎమ్మెల్యే వేముల ఘన నివాళి

*చిట్యాల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ మీనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఆగ్రామంలోని మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై మీనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, మాజీ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన చల్లమల్ల దశరథ సోదరుడు చల్లమల్ల యాదగిరి ఆదివారం అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు సంతాపం తెలిపారు.మాజి జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో ఇరుగుడు రవి యాదవ్, కంబాలపల్లి లింగస్వామి, ముప్పిడి మహేష్ తదితరులు ఉన్నారు.




## మరొక్కసారి మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 19*



నల్లగొండ పట్టణంలోని 18వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కందగట్ల కృష్ణ, గీత కుమారుడు నవదీప్(11) శుక్రవారం ఇంటిపై గాలిపటం ఎగురవేస్తుండగా ఇంటి ముందు భాగంలో ఉన్న విద్యుత్ తీగలకు గాలిపటం చుట్టుకుంది. ఇనుపకడ్డీ తో దానిని తీయడానికి ప్రయత్నించే క్రమంలో నవదీప్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. బాలుడి శరీరం 60 శాతం పైగా కాలిపోయినట్లు వైద్యులు తెలిపారు. డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న బాలుడి చికిత్స కోసం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు రేశిబీతీ గౌతం న్యూరో హాస్పిటల్ వెళ్లి 20,200 రూ సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, బొల్లెని నవీన్, మాదగోని కృష్ణ, దేప అమరేందర్ పాల్గొన్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము కొందరం ఒక గ్రూప్ గా ఏర్పడి ప్రతి నెల 200 రూ జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్న కుటుంబాలకి సాయం అందిస్తున్నామని తెలిపారు.

## జిల్లాస్థాయి షటిల్ మరియు క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 19*



నకిరేకల్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జిల్లా స్థాయి షటిల్ పోటిలను,క్రికెట్ పోటీలను ప్రారంభించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజ శంబయ్య నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ లింగాల వెంకన్న బొజ్జ సుందర్ కౌన్సిలర్ పావని లక్ష్మీనారాయణ గౌడ్ మినీ స్టేడియం అధ్యక్షులు కొండ యాదగిరి నోముల గోవిందరాజు కైరం కొండ ఎల్లే స్వామి కొండ సైదులు గౌడ్ సాకుంట్ల నరసింహ ఏర్పుల లింగయ్య ఎస్కే వలి రాపోలు ఉపేందర్ చౌగోని శ్రీనివాస్ గౌడ్ గుత్త ప్రభాకర్ రెడ్డి సూదిని సుదర్శన్ రెడ్డి గుడిపాటి రవి కంభంపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ నాయకున్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు

**నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా (బొంబాయి) ఇటీవలి గొంతు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకుని వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, చిక్కుల శివ ఉన్నారు.

# నేడు నల్గొండ జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాక

**నగల్, తిప్పర్తి, నల్గొండ మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి**

**కనగల్ తిమ్మన్నగూడెం రహదారి పనులకు తిమ్మన్నగూడెం గ్రామంలో శంకుస్థాపన చేస్తారు**

**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త** జనవరి 19నల్గొండ నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు శ్రీనివాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించ నున్నారు ఉదయం 07.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉ. 9.45 గంటలకు నల్గొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం గ్రామానికి చేరుకోనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.ఉ. 10.15 గంటలకు దర్వేశిపురం గ్రామంలో కొత్తగా ఎన్నికైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చేత ప్రమాణస్వీకారం చేయించనున్న మంత్రిఉ. 11.45 గంటలకు అనంతరం కనగల్ మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలిస్తారుమ. 12 గంటలకు:14 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మ.12.15 గంటలకు: తిప్పర్తి మండలం పజ్జూర్ గ్రామం చేరుకొని గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ భవనాన్ని ప్రారంభిస్తారు.మ. 12.45 గంటలకు: పజ్జూర్ గ్రామంలోనే కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తారుమ. 01.15 గంటలకు: తిప్పర్తి మండల కేంద్రానికి చేరుకొని.. నూతనంగా నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ. చేయడంతో పాటు తిప్పర్తిలో డీసీసీబీ బ్యాంకు నూతన బ్రాంచ్ ను ప్రారంభిస్తారు.మ. 01.45 గంటలకు: అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీ లించడంతో పాటు నూతనంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ



జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తారు తర్వాత సాయంత్రం 4 గంలకు నల్గొండ పట్టణం చేరుకొని వివిధ కార్యక్రమాల్లో పాల్గొని సా. 5 గంటలకు నల్గొండ నుంచి బయలుదేరి రా. 7 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు

*మునుగోడు జనవరి 19 ప్రభాత వార్త*

వృద్ధులకు అవగాహన లేక సమయానికి చికిత్స అందకపోవడం వల్ల కంటి సమస్యలు తలెత్తుతున్నాయి కంటి సమస్యల వల్ల సొంత పని చేసుకోలేక కృంగిపోతున్నారు అటువంటి వారికి కనుచూపు మెరుగయ్యేంతవరకు లక్ష్యం గా నియోజకవర్గ వ్యాప్తంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలలో ప్రతి నెల ఒకటి చొప్పున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉంటాయి..కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగయ్యేలా లక్ష్యంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, దీనికి ఫౌండేషన్ సౌజన్యంతో ఆదివారం మునుగోడు పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు... ఈ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ... మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ పీడత నియోజకవర్గమని ఫ్లోరైడ్ తోపాటు కంటి సమస్యలు ఎక్కువని కంటి సమస్య వల్ల సొంత పని చేసుకోలేక ఇక్కడ ప్రజల కృంగిపోతున్నారని అటువంటి వారికి ఉచితంగా వైద్యం అందించి ఉచితంగా ఆపరేషన్లు చేయించి కనుచూపు మెరుగయ్యేంత వరకు విడతల వారీగా డాక్టర్లతో సమీక్ష చేయించి



మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు... ఏడు మండలాలు మున్సిపాలిటీలు కలుపుకొని ప్రతి నెల ఒక ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేలా 9 నెలలు ప్రణాళికలు రూపొందించామని... ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలలో కంటి సమస్యలు ఉన్నవాళ్లు చూయించుకోవాలని నియోజకవర్గం ప్రజలను కోరారు.... దాంట్లో భాగంగానే మునుగోడులో మొదటి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని 1000 నుండి 1200 మంది వరకు ఈ శిబిరంలో వైద్యం చేయించుకునేల ఏర్పాటు చేశామన్నారు... సామాజిక సేవ చేస్తున్న శంకర కంటి ఆసుపత్రికి ఫీనిక్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు....

# రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పోరాటం

**ఈనెల 21న నల్లగొండలో రైతుల పక్షాన రైతు మహాధర్నా**
**నియోజకవర్గం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలి**
**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,**
**మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 19, ప్రభాతవార్త:** రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 21వ తేదీన నల్లగొండలోని గడియారం సెంటర్ లో రైతు మహాధర్నాకు నియోజకవర్గం నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహా ధర్నాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు నాయకులు రానున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో మోసం చేసిందని , రైతు భరోసా రూ. 15 వేలకు హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వకుండా మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ తీరా రూ. 12 వేలకు తగ్గించిందన్నారు. వ్యవసాయ రంగంలో కరెంటు కోతలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. యాసంగి సమయంలోనే యూరియా కొరత ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రైతులను రాజును చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారమే ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము పోతామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందే కాక ఇచ్చిన 420 హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై దాడులు చేసేలా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ కట్టాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఏడాది గడిచిన ఇచ్చిన 6 గ్యారంటీల ఊసే లేదన్నారు. కెసిఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు పథకం తీసుకువస్తే రైతులను నట్టేట ముంచుతూ ఎగనామం పెడుతుందని చెప్పారు. గ్రామస్థాయి నేతల నుంచి మంత్రుల వరకు దోచుకు తినడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ తిట్ల దండకం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పాలిట శాపంగా మారి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులను బాధ పెడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ కు రైతులు తగిన బుద్ధి చెప్పక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, జరుపుల లోక్యా నాయక్, రెటి నేని ముత్యపు రావు, కేసాని లింగారెడ్డి, నీల రవికుమార్, బుజ్జిని సాగర్ రావు, మాధవరం జనార్దన్ రావు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్ల బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ, శంకర్ నాయక్, లక్ష్మీపతి, ప్రసాద్, లోహిత్ రెడ్డి, మోహన్ కృష్ణ, తులసి రామ్, ఎర్ర యాదగిరి, అరె కంటి రాములు, వెంకటయ్య, ఇలియాస్ పటేల్, రవీందర్, కృష్ణారెడ్డి, పొట్ట మధు తదితరులు పాల్గొన్నారు,



## నల్లగొండ వార్త

# టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షునిగా పోలగోని లక్ష్మీకాంత్ నియామకం

*నల్లగొండ ప్రభాతవార్త జనవరి 19*



టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన పొలగోని లక్ష్మీకాంత్ ను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ గట్టుప్పల్ మండల ఆంధ్రజ్యోతి విలేఖరిగా పనిచేస్తున్న లక్ష్మీకాంత్ అనుభవాన్ని సంఘం బలోపేతానికి వినియోగించుకోవాలని ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో యూనియన్ బలోపేతానికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలగోని లక్ష్మీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్లగొండ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాంప్రసాద్, శివ ,సల్వాది జానీ, దండెంపల్లి రవికుమార్ గౌడ్ ,సీనియర్ జర్నలిస్టులు కోడి రాములు, జీడిమడ్ల బాబు, కుంభం ఇంద్రసేనారెడ్డి, మేడి అశోక్, రెడ్డి మల్ల వెంకట్, జిట్టగోని వెంకటేష్, దుబ్బ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కో కన్వీనర్ ఎరుకల మల్లేష్ గౌడ్

*కట్టంగూర్, జనవరి 19, ప్రభాతవార్త*



బీసీ రాజ్యాధికార సమితి నల్లగొండ జిల్లా కో కన్వీనర్ గా కట్టంగూర్ మండలం కేంద్రానికి చెందిన ఎరుకల మల్లేష్ గౌడ్ ను నియమిస్తూ బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి నియామక పత్రాలను అందజేశారు. ఈ మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో ఇట్టి నియామక పత్రాన్ని ఎరుకల మల్లేష్ గౌడ్ కు అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ ఈ సందర్భంగా నకరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లె బోయిన పరమేష్, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ కర్ణకంటి కిరణ్ లను అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు తమ బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, మల్లేష్ గౌడ్, పరమేష్, కిరణ్, నక్క వెంకన్న పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షంగా పాలన సాగిస్తుంది

*వలిగొండ జనవరి 19 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పేదల పక్షంగా పాలన సాగిస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం.అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు లో ఈనెల 21న జరిగే మార్కెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు రానున్నందున సభా స్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పేదల పక్షంగా నిరంతరం పాలన సాగిస్తుందని అన్నారు. వలిగొండ నుండి కాటేపల్లి వరకు3 36 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ఈనెల 21న శంకుస్థాపన పనులు ప్రారంభించబడుతుందని అన్నారు . రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని లిస్టులో పేరు రానివారు నిరాశ చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని అన్నారు. రైతు భరోసా కోసం భూ సర్వే చేయడం జరుగుతుందని వ్యవసాయ అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా అందుతుందని అన్నారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సంవత్సరానికి 12,000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 21న రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొనబోతున్న కార్యక్రమాన్ని మండల రైతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి, బీమా నాయక్,నూతి రమేష్, గరిసె రవి,బత్తిని సహదేవ్, లింగయ్య, మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి బిలిదే నాగేశ్వర్,పబ్బు ఉపేందర్ బోస్,ఉలిపే మల్లేశం, తుమ్మల యుగేందర్ రెడ్డి,బోళ్ల శ్రీనివాస్, అయిటి పాముల రవీంద్ర, కొండూరు భాస్కర్,చిందం శ్రీశైలం, కొండూరు సాయి,కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తేలని ఆత్మీయ భరోసా లబ్ధిదారులు

### తొలగని అయోమయం

### స్పష్టత నివ్వని క్షేత్ర సహాయ అధికారులు

*గుండాల,జనవరి 19 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి పచ్చ జెండా ఊపింది .ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ పథకం అమలుపై స్పష్టమైన విధివిధానాలను క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించకపోవడంతో క్షేత్రస్థాయిలో అనేక గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి. 2023 24 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి పథకంలో కనీసం 20 రోజుల పని దినాలైనా పనులు చేసిన కుటుంబాలకు మాత్రమే ఆత్మీయ భరోసా పథకం కింద ప్రభుత్వం అందించే ఆరువేల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ కానుంది. ఇక్కడే అసలు సమస్యలు ఎదురవుతున్నాయి. గుంట భూమి లేకుండా ఉపాధి హామీ పథకంలో సంవత్సరంలో కనీసం 20 రోజులైనా ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కుటుంబాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించే అవకాశాలు ఉన్నాయని ఉపాధి హామీ పథకం పర్యవేక్షించే జిల్లా స్థాయి అధికారులు పేర్కొంటున్న క్షేత్రస్థాయిలో మాత్రం కుటుంబ యజమాని పేరిట భూములు లేకపోయినా జాబ్ కార్డులో వివరాలు కలిగిన తల్లిదండ్రుల పేర్ల మీద భూములు ఉన్న ఆత్మీయ భరోసా పథకం వర్తించదు అంటూ క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులు పంపించిన లబ్ధిదారుల వివరాలను మరోసారి గ్రామాల వారీగా విచారణ జరిపేందుకు వెళుతున్న కిందిస్థాయి సిబ్బంది నిర్మోమాటంగా తేల్చి చెబుతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు కనిపిస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. ఆత్మీయ భరోసా కింద యాదాద్రి భువనగిరి జిల్లాలో 16,927 కుటుంబాలు అర్హత సాధించినట్లు జిల్లా స్థాయి అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి .ఇందులో జిల్లా పరిధిలోని భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలో 1785 కుటుంబాలకు ,చౌటుప్పల్ మండలంలో 26 గ్రామపంచాయతీలో 1623 కుటుంబాలకు, నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలో 1372 కుటుంబాలకు, బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీల గాను 1309 కుటుంబాలకు ,రామన్నపేట మండలంలో 24 గ్రామపంచాయతీలో 1166 కుటుంబాలకు ,బొమ్మలరామారం మండలంలో 34 గ్రామపంచాయతీలో 1132 కుటుంబాలకు ,వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలో 1112,కుటుంబాలకు, యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామపంచాయతీలో గాను 977 కుటుంబాలకు, పోచంపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీలో గాను 936 కుటుంబాలకు, రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీల గాను 886 కుటుంబాలకు, తుర్కపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీల గాను 836 కుటుంబాలకు ,గుండాల మండలంలో 20 గ్రామ పంచాయతీల గాను 776 కుటుంబాలకు ,ఆత్మకూ ర్ మండలంలో 23 గ్రామ పంచాయతీల గాను 733 కుటుంబాలకు, ఆలేరు మండలంలో 14 గ్రామ పంచాయతీల గాను 683 కుటుంబాలకు, మోటకొండూరు మండలంలో 17 గ్రామ పంచాయతీల గాను 600 కుటుంబాలకు ,అడ్డగూడూరు మండలంలో 17 గ్రామ పంచాయతీల గాను 555 కుటుంబాలకు, మోత్కూరు మండలంలో 10 గ్రామ పంచాయతీల గాను 446 కుటుంబాల చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 419 గ్రామపంచాయతీలో 16,927 కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం కింద 6 వేలచొప్పున లబ్ధిదాల ఖాతాలో జమ చేసేందుకు జిల్లా అధికారులు గుర్తించిన లబ్ధిదారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి .ఈ జాబితాల మేరకు ఎవరైనా అనర్హులు ఉన్నారా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలంటూ మండల స్థాయిలోని ఉపాధి హామీ పథకం పనుల్లో పాలుపంచుకుంటున్న సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు అందాయి .. ఇదిలా ఉండగా సెంటు భూమి లేకుండా ఉపాధి హామీ పథకంలో కనీసం 2023 24 సంవత్సరంలో 20 రోజుల పని దినాలు చేసి ఉన్న కుటుంబాలకే ఆత్మీయ భరోసా పథకంలో 6000 అందే అవకాశాలు ఉండడంతో కొంత గందరగోళం క్షేత్రస్థాయిలో చోటు చేసుకుంటుంది ..యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో ఎకరంలోపు భూములు కలిగిన సన్నా,చిన్న కారు రైతులు అనేక కుటుంబాలు ఉన్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా స్కీమ్ కింద గత ప్రభుత్వ ఇచ్చిన రైతుబంధుకు బదులు నిధులు పెంచి ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 6000 చొప్పున ఈనెల 26 నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టతను ఇచ్చారు. ఎకరంలోపు భూములు కలిగిన రైతులకు గుంట భూమికి 150 రూపాయల చొప్పున రైతు భరోసా నిధులు అందుతుంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గుంట భూమి లేకపోయినా ప్రతి కుటుంబానికి 6 వేలచొప్పున ఆర్థిక సాయం అందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండటంతో భూమి ఉండి భూమిలేని లబ్ధిదారులతో అందుకున్న ప్రోత్సాహాన్ని అందుకోలేకపోతున్నామని సన్న సన్న కారు రైతు కుటుంబాలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఉదాహరణకు పది గుంటల భూమి కలిగిన రైతు కుటుంబాలకు ప్రతి పంట సీజన్ కాలంలో 1500 రూపాయల అందుతుంటే అదే సెంటు భూమి లేకుండా ఉపాధి హామీ పథకంలో ఆర్థిక సంవత్సరంలో 20 పని దినాలు పని చేస్తే 6000 రూపాయలు ప్రభుత్వం నుండి అందే అవకాశం ఉండడంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు వస్తున్న అధికారులను నిలదీస్తే సరి అయిన సమాధానం చెప్పకుండానే దాటవేసేధోరణి అవలంబించాల్సిన పరిస్థితి గ్రామాల్లో కొనసాగుతుంది .వాస్తవంగా ఒక ఎకరం లోపు భూమి కలిగిన రైతులకంటే సెంటు భూమిలేని రైతు కుటుంబాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అత్యధిక ప్రయోజనం పొందే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సెంటు భూములేని వ్యవసాయ కూలీ రైతు కుటుంబాలకు అందించే ఆత్మీయ భరోసా నిధులను తరహాలో ఎకరంలోపు భూములు కలిగిన చిన్న సన్నకారు రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా మరోసారి స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీచేసి గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న ఆందోళనలకు ఎలా తెరదించుతారో వేచి చూడాల్సిందే. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,43 వేల 218 కుటుంబాల్లో 263,483 మంది కూలీలు ఉపాదామి పథకంలో పనులు చేస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి

# ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాకు వార్డు సభలు

*నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల అర్హులైన లబ్ధిదారుల జాబితా రూపొందించడానికి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఈనెల 21 నుండి 24 వరకు వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 21న 1,2,8,9 వార్డులలో ఈనెల 22న 3,4,10,11 వార్డులలో, ఈనెల 23న 5,6,12,13 వార్డులలో, ఈనెల 24న 7,8,14,15 వార్డులలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అర్హులైన లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# ఎయిమ్స్ లో సరిపడు వైద్య సిబ్బందిని నియమించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

*బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త*




:బీబీనగర్ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో సరిపడు వైద్య సిబ్బందిని నియమించి, అన్ని రకాల వైద్యం అందించుటకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక సంస్థగా బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ పనులు నత్త నడకన నడవడంవల్ల, నిర్మాణమై ఉన్న భవనాల్లో వైద్య సేవలు ప్రారంభించినప్పటికీ పూర్తిస్థాయి వైద్యం అందకపోవడం వల్ల ప్రజలు ఇప్పటికీ ప్రైవేటు హాస్పిటల్స్ కి వెళ్ళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల స్పెషలైజేషన్ డాక్టర్స్ ను, సిబ్బందిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ విధానంలో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ, వార్డ్ బాయ్స్ తదితర విభాగాల్లో సిబ్బందిని భర్తీ చేసే విషయంలో కాంట్రాక్టర్ లక్షల రూపాయలను తీసుకొని నియమిస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ లైసెన్స్ ను రద్దు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓపి విభాగంలో మాత్రమే సేవలందిస్తూ ప్రాథమిక చికిత్స వరకు మాత్రమే సేవలందిస్తున్నారని, దీర్ఘకాలిక రోగాలకు, యాక్సిడెంట్ లాంటి ఎమర్జెన్సీ సేవలను అందించట్లేదని, చివరికి ప్రసూతి సేవలు కూడా డాక్టర్స్ లేరనే నెపంతో డెలివరీలు చేయట్లేదని అన్నారు. ఇంతటి దయనీయ స్థితిలో ఎయిమ్స్ ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ కు సుమారు పది జిల్లాల ప్రజలు వైద్య సేవల కోసం వస్తున్నారని వారికి సరైన వైద్యం అందకపోవడం వల్ల తిరిగి ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్లి లక్షల రూపాయలు వెచ్చించవలసి వస్తుందని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, సయ్యద్ ఉమర్, ఒవల్దాస్ సతీష్, పొట్ట యాదమ్మ, నాయకులు రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రవణ్, మాదారం శివకుమార్, మంద కిరణ్ కుమార్, కంచిమేకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయాలి

*గుండాల, జనవరి 19 ప్రభాతవార్త*



:అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులతోపాటు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డును పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టే విధంగా మొక్కుబడిగా రేషన్ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకునేందుకు కుట్రలు చేస్తుందని ఆమె ఆరోపించారు .రైతు భరోసా పథకం కింద సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా సకాలంలో పెట్టుబడి సాయాన్ని పంపిణీ చేయాలని, ఎటువంటి కొర్రీలు లేకుండా వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వర మహేందర్ రెడ్డి నాయకులు కోల్కొండ రాములు, పిట్టల పూర్ణచందర్ ,గోపాల్ దాస్ వెంకన్న,ఆ ట్ల రంజిత్ రెడ్డి, జటంగి రాజు ,సురేష్ రెడ్డి ,యాదవ రెడ్డి, వీరమల్ల సోమన్న, అన్నపర్తి బిక్షం తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి

## -ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు
## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త*





యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం నిర్వహకులుమాట్లాడారు. జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు 45 జట్లు పాల్గొనట్లు తెలిపారు. ప్రథమ నగదు బహుమతి రూ. 20వేలు, షీల్డ్ బొడ్డు సైదులు-నాగలక్ష్మిలు విజేతగా నిలిచిన మిర్యాలగూడ మండలం కిష్టాపురం-బి జట్టుకు అందజేశారు. అదే విధంగా 2వ వార్డు సభ్యులు ఎలికంటి నర్మదా-రవి దంపతులు రూ.15వేల నగదు, షీల్డ్‌ను విజేతగా నిలిచిన గూడూరు ఎస్ఎస్-29 టీమ్‌కు అందజేశారు. తృతీయ బహుమతిని కట్టెబోయిన రామలింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కట్టెబోయిన రాము, శివయాదవ్‌లు దామరచర్ల మండలం బొత్తలపాలెం జట్టుకు రూ. 10,116 నగదుతో షాటు షీల్డ్‌లను అందజేయగా ఎమ్మెల్యే చేతులమీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల కిట్టు దాత అర్ఎంపి అమరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, బొడ్డు సాయియాదవ్, పవన్, సంతోష్, నిఖిల్, కట్టెబోయిన రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

## -ది తెలంగాణ గోల్డ్‌కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం
## -మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జనవరి 19 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజుఅన్నారు. అదివారం ది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గోల్డ్‌కప్ జిల్లాస్థాయిక్రికెట్ క్రీడలను డిఎస్పి అదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్నప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు.15 రోజులు జరిగే క్రికెట్ సంబరాలను నల్లగొండ జిల్లా క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ కో-అర్డినేటర్‌కావలి వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, క్లియో మేనేజర్ రాహుల్, నిర్వాహకులు పోతుల నరేందర్‌రెడ్డి, తిపిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు, జవహర్‌నాయక్, ఫణికుమార్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తోపుచర్ల, మంగాపురం రోడ్డును విస్తరించాలి

*:మాడ్గులపల్లి,జనవరి 19 ప్రభాతవార్త*



స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ను ఇటీవల అమెరికానుండి స్వదేశానికి తిరిగి వచ్చిన, తోపుచర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కార్యకర్తలకు అందుబాటులో ఉండి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు తన సొంత నిధులతో శ్రీశ్రీనివాస కళ్యాణమస్తు, ఈశ్వర బంధం లాంటి అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతూ ప్రజలహృదయాలను చురగొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా నిరాదరణకు గురైన తోపుచర్ల మంగాపురం రోడ్డు విస్తరణకు రూ.6 కోట్ల 10 లక్షలు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వ్యక్తిగతంగా తోపుచర్ల గ్రామ ప్రజలపక్షాన అయన కృతజ్ఞతలు తెలిపారు. పుచ్చకాయలగూడెం, మాడ్గులపల్లి వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికిరూ. 3కోట్లు నిధులు మంజూరు ప్రకటన చేయడం పట్ల అయన హర్షం చేశారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ (జెడ్పిటిసి) పుల్లెంల సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, తోపుచర్ల తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, నన్నేబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2005 - 2006 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక కర్నాటి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. 18 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, నాటి పాఠశాల లోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సుమతి, సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి , శారద, ఎంఎ షరీఫ్, బాణాల శ్రీనివాస్ చారి, జ్ఞాన కుమారి లను శాలువా కప్పి, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మానస,వరలక్ష్మి, రమ్య , బీ.శోభా, సునంద, హేమలత, నవత, లలిత, శోభ, సరస్వతి, శ్యామల, మహేశ్వరి, స్వప్న, స్రవంతి, సఫియా సుల్తానా, భాగ్యలక్ష్మి, అరుంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీషుని సేవలో ఎంపీ డా.కే.లక్ష్మణ్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం రాజ్యసభ సభ్యులు(ఎంపీ) డా. కే. లక్ష్మణ్ కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి భాస్కర రావు దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు గావించారు. అనంతరం శ్రీస్వామి వారి ప్రసాదము, మెమోంటోను అందజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని ముఖమండపంలో వేదాశీర్వచనం అందజేశారు.






# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*త్రిపురారం ప్రభాతవార్త*

. మండలంలోని నీలాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 93 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అదే పాఠశాలలో నిర్వహించారు. బడిలో బాల్యాన్ని నెమరు వేసుకుందామంటూ పూర్వ విద్యార్థుల ఒకే చోట చేరి విద్యార్థి దశలో బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ నాటి అల్లర్లను, ఆప్యాయతను అభిమానాన్ని పంచుకుంటూ సంతోషంగా పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆహ్లాదకరంగా గడిపారు. ఈ సందర్భంగా సుమారు 3 దశాబ్దాల క్రితం విడిపోయిన తాము జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడి ఈ వేడుక సందర్భంగా ఒకే చోట చేరటం సంతోషకరమన్నారు. నాటి ఉపాధ్యాయులు నేర్పినక్రమశిక్షణ, విద్యా బోధన తమ సుస్థిర జీవితానికి దోహ దపడ్డాయన్నారు. అనంతరం ఆటపాటలతో కాలక్షేపం చేసి నాటి ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, షేక్ జానిమియా, జాఫర్, సాగర్, సూర్యనారాయణ రెడ్డి, కలిమెల నాగయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు తిరుపతయ్య, సత్యం,వెంకటాచారి తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని వైట్ల దొరబాబు మాతృమూర్తి వైట్ల రమణమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి ఆమె మృతదేహం పై పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఆయన వెంట చంద్రారెడ్డి తదితరులున్నారు.

# వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహాసభకు మాదిగలంత సిద్ధం కావాలి

*:మాడుగులపల్లి, జనవరి 19 ప్రభాతవార్త*



.తెలంగాణ రాష్ట్రం లో,ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని, అమలు చేయించుకోవడం కోసం మాదిగల తో పాటు అన్ని సామాజిక వర్గాలు మనకు మద్దతుగా, తోడుగా కదిలాయని,ఇక మిగిలింది జర్నలిస్టులు మాత్రమేనని అయితే ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో, నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల నినాదం తో, మాదిగ కులస్తులందరు ఈ సమావేశానికి రావాలని, మాడుగులపల్లి మండల జర్నలిస్టు సోదరులందరు కూడా మాదిగలకు,అండగా, తోడుగా, నిలిచేందుకు ఎస్ సి వర్గీకరణ జరిగే వరకు, వర్గీకరణ కోసం పోరాడుతున్న అన్న, మందకృష్ణ మాదిగకు తోడుగా నిలవాలని, (ఎమ్ జె ఎఫ్) మాడుగులపల్లి మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్ మాదిగ కోరారు.

# 21వ అఖిల భారత పశుగణన ను విజయవంతం చేయాలి

*మాడుగులపల్లి, జనవరి 19 ప్రభాతవార్త*

.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు గణన కు మండల వ్యాప్తంగా ఉన్న పశు, రైతులు సహకరించి, తమ పశువుల వివరాలను ప్రభుత్వ అధికారులైన, మండల పశు వైద్యాధికారుల వద్ద నమోదు చేసుకోవలసినదిగా తెలిపిన మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్. వినయ్ కుమార్.తద్వారా పశువుల ద్వారా పొందే లోన్ లు, పశువుల ఉత్పత్తి, పశువుల సంఖ్య, తదితర సమాచారం అందుబాటులో ఉండేందుకు అవకాశం ఉంటుందని, రైతుల వద్ద గల, మేకల, గొర్ల, ఆవుల, గేదల, కోళ్ల వివరాలనుపశుగణ న అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు.



# సేవా కార్యక్రమాల లో పరుగులు తీస్తున్న వాసవి క్లబ్

*నేరేడుచర్ల జనవరి 19 ప్రభాతవార్త*

సమాజంలో ని అన్ని వర్గాల ప్రజలకు విశిష్ట సేవలందిస్తూ సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ పరుగులు తీస్తుందని వాసవి క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి బోడ సాయి సూర్యప్రకాష్ అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయంలో నిర్వహించిన వాసవి క్యాబినెట్ టీం ఆర్ సి, ఆర్ఎస్, ఐపిసి, డి ఐ, డిపిఓ, డిసి, వాసవి క్లబ్బుల ప్రమాణ స్వీకారం మహోత్సవ సమావేశంలో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తో కలిసి పాల్గొని మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అవసరమైన చేసిన సేవయే చిరకాలం నిలుస్తుందని పేర్కొన్నారు, వాసవి క్లబ్ క్యాబినెట్ టీమ్, క్లబ్బుల కార్యవర్గాలు సంవత్సర పదవీ కాలాన్ని క్రమశిక్షణతో ప్రణాళిక పకడ్బందీగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు, ఈ సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, బాలికలకు సైకిళ్ళ పంపిణీ, కవలలందరినీ గుర్తించి వినూత్న కార్యక్రమం, గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదయ్యే విధంగా బెలూన్ల ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు, అంతేకాకుండా ఒక వ్యక్తి వంద రోజులపాటు ప్రతిరోజు ఒక మొక్క నాటే విధంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు, హైదరాబాదులో సుమారు 5 కోట్ల రూపాయలతో బాలికల సంరక్షణ కోసం భవన నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు, త్వరలో స్వర్ణ గిరి మందిరంలో 108 మందికి షష్టిపూర్తి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, స్వయం ఉపాధి పథకం కింద 30 రోజుల శిక్షణ ఇచ్చి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయనున్నట్లు తెలిపారు, వాసవి మాత మందిరాలకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు, పనిచేయని వాసవి వనిత క్లబ్బులను



పునరుద్ధరించి వాసవి క్లబ్ పటిష్టతకు సహకరించాలని పిలుపునిచ్చారు, పెండింగ్ లో ఉన్న వాసవి క్లబ్ సురక్ష పథకం 20 కోట్ల రూపాయలను మే నెలలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు, అనంతరం వాసవి క్లబ్ క్యాబినెట్ టీమ్ తో పాటు సుమారు 31 వాసవి క్లబ్లు ప్రమాణస్వీకారం చేశారు, ఈ సమావేశంలో వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ కోశాధికారి వెంపటి శబరినాథ్, ఇంటర్నేషనల్ పి ఆర్ ఓ కోటగిరి రామకృష్ణ, మాజీ గవర్నర్లు వంగవీటి గురుమూర్తి, రాచర్ల కమలాకర్, డి పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, జిల్లా ఆరోగ్య చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి మాత పారాయణం జిల్లా ఇంచార్జ్ కందిబండ వాసంతి, సాంప్రదాయాలు పండుగలు జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మీ నరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, వనితా క్లబ్ కార్యదర్శి గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సర్వేల పేరుతో ప్రజా సంక్షేమం మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 19, ప్రభాత వార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మక 6 గ్యారంటీల అమలు భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ 12000, రైతు భరోసా అమలు కోసం. గతంలో ప్రజల ల నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులను ఎంపిక చేసి వాటిని అమలు చేయకుండా కొత్త కొత్త సర్వేల తో కాలయాపన చేయడం మూలంగా అర్హు లైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోలేక పోతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఈనెల 26 కొత్త రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణా లలో అధికారులు సర్వేలు నిర్వ హించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామపంచాయతీ మున్సి పల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను సిపిఎం పార్టీ తరపున కోరుతున్నామన్నారు. అనేక గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు ఏం చేయాలో పాలు పోక తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు



ఇచ్చి అధికా రం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరోసభ్యులు బృందా కారత్, బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశె ట్టి యాదగిరిరావు, ములకల పల్లి రాములు, మట్టిపల్లి సైదు లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి ఇతర సిపిఎం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# తెలంగాణ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నరసయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :*



నిజాం పరిపాలనా కాలంలో తెలంగాణ ప్రాంతంలో దొరల జమీందారుల జాకీర్దారుల తో పాటు నిజాం నిరంకుశ పరి పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా ఉండి పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడిన సిపిఐ నాయకులు అమరజీవి కామ్రేడ్ దొడ్డ నర్స య్య ఆశయ సాధన కు అంద రూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు పార్టీ అన్నారు. దివంగత కామ్రేడ్ దొడ్డ నర్సయ్య 26వ వర్ధంతి ని హుజూర్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయం అను మాల లింగయ్య భవన్ లో ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హుజూర్ నగర్, కోదాడ ప్రాంతాల్లో కమ్యూనిస్టు ఉద్య ఉద్యమాలతో రైతు,ప్రజల సమస్యల పోరులో ఆయన ముందు ఉన్నారని అన్నారు. హుజూర్ నగర్ తొలితరం ఎమ్మె ల్యేగా ఈ ప్రాంత అభివృద్ధికి కోసం ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూ ములను పేదలకు పంచిపెట్టిన చరిత్ర ఆయనది అన్నారు. కామ్రేడ్ దొడ్డ నరసయ్య చూపిన బాటలో భావిభారత కమ్యూనిస్టులు పనిచేసి కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వ ర్లు, దేవరం మల్లేశ్వరి,ఎల్లావు ల రమేష్, దొంతగాని సత్యనారా యణ, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య,జడ వెంకన్న, బత్తిన మల్లయ్య, గోధుమల ఈశ్వరాచారీ,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన నాగశేఖర్

*గరిడేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*



:ఉమ్మడి నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్ ఆదివారం మాజీ మంత్రులను కలిశారు. హైదరాబాదులోని గచ్చిబౌలి నాన్నకు రామ్ గూడా నివాసంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావను మరొక మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను ప్రస్తుత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాసు తో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అబద్ధపు హామీలు ఇచ్చి అరాచక పాలన చేస్తున్న కాంగ్రెస్

## ప్రశ్నించే గొంతును కోసేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

*మోత్కూర్ జనవరి 19 ప్రభాతవార్త.*

ఎన్నో కష్టాలను అవమానాలను భరించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్ర మేఘారెడ్డి ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి రాష్ట్రంలో 420 పాలకొన సాగుతుందని ప్రశ్నించే గొంతుకులపై విరుచుకోబడి కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ఆయన అన్నారు రైతుబంధు 15000 ఇస్తామని పెన్షన్లు పెంచుతామని రైతు బీమా ఇస్తామని మహిళలకు గృహలక్ష్మి 2500 ఇస్తామని పేదవారికి గృహ నిర్మాణాలు చేస్తామని కొత్త రేషన్ కార్డు ఇస్తామని కౌలు రైతులకు డబ్బులు ఇస్తామని వడ్లకు బోనస్ ఇస్తామని ఒకటి కాదు రెండు కాదు సాధ్యం కానీ 100 హామీలిచ్చి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయినా తర్వాత మూసి ప్రక్షాళన అంటూ పేదల ఇల్లు కూల్చడం చెరువు శిఖరంటూ ఎల్ఎప్టి కింద ఇండ్లు కూల్చడం టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ పై తప్పుడు కేసులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఘాటుగా విమర్శించాడు ప్రజలపై ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేని ముఖ్యమంత్రి ప్రతీకార చర్యగా అడుగులు వేస్తూ అక్రమ సంపాదనకు తెర లేపాడని ఆయన దుయ్యపట్టాడు రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యవసాయ శాఖ మంత్రి కి ఆర్థిక శాఖ మంత్రికి మాట్లాడే మాటలపై ఏ ఒక్కటి పొంతనలేదని బీజీపీ పార్టీతో లో పాయి కారుగా పనిచేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు రైతులను మత్స్యకారులను గీతా కార్మికులను దళితులను సమాజంలో ఉన్న అన్ని వర్గాలను మోసం చేసి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సభలు సమావేశాలు పెట్టి ప్రజలకు సంజాయిషీ చెప్పకుండా సంక్షేమ పథకాలు సమీక్షలు నిర్వ హించకుండా కేవలం కేసీఆర్ కేటీఆ ర్ పై విమర్శలు చేయడమే రేవంత్ రెడ్డి



పనిచేస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మారెడ్డి మిట్ట పురుషోత్తం రెడ్డి రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి మోత్కూర్ అడ్డ గూడూరు బి ఆర్ఎస్ మండలాధ్యక్షుడ పుణ్యబోయిన రమేష్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేంద్ర నాథ్ అయోధ్య జ్యోతి రాములు రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు కొండా సోమల్లు తీపి రెడ్డి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను గజ్జి మల్లేశం మేఘారెడ్డి మాజీ సర్పంచ్ బయ నీపిచ్చయ్య మాజీ వైస్ ఎంపీపీ పుష్పాక లక్ష్మి దబ్బెట్టి శైలజ కట్ట ఇంద్రజ్యోతి క్రాంతి కుమార్ రెడ్డి కూరెళ్ల పరమేష్ అన్నం దాస్ సాగరు పద్మా రెడ్డి మల్లం సైదులు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఎదుట నేడు జరిగే గీత కార్మికుల ధర్నా జయప్రదం చేయండి

*ఆలేరు జనవరి 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గీతా కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా గీతా కార్మికుడికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా 2 కోట్ల 67 రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత



కార్మికుల అందరికీ సేఫ్టీ మోకులు, పెన్షన్లు 4000, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నేడు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నా కు అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య నాయకులు నల్ల మాస తులసయ్య, బొమ్మ కంటి బాలరాజు, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, సూతగాని రాజయ్య, భీమ గాని నరసింహ, బొమ్మ కంటి అంజయ్య మొరిగాడి భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గ్రూపు ద్వారా ఉచిత పుస్తకాల పంపిణీ

*ఆలేరు జనవరి 19 ప్రభాత వార్త*

సైనిక గ్రూప్ ద్వారా ఉచిత పుస్తకాలు అందజేయడం అభినందనీయమని ఎస్సై రజనీకర్ అన్నారు ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పేద మధ్యతరగతి కుటుంబాల నుండి స్టేట్ సెంట్రల్ ఆర్మీ సిఆర్పిఎఫ్ సిఐఎస్ఎఫ్ ఐ టి బి పి బిఎస్ఎన్ తదితర పోలీసు ఉద్యోగాల కోసం నిజాయితీగా కష్టపడి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సలహాలు సూచనలు ఇస్తూ బాగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలని అన్నారు ఇంకొందరికి చేయూతగా ఆదర్శంగా నిలవాలని



అన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సైనిక గ్రూప్స్ ఉండరు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్స్ ఫౌండర్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ఎస్సై ఫైజల్ ఎస్సై విజయ్ ఏఎస్ఐ ఆంజనేయులు హెడ్ కానిస్టేబుల్ జహంగీర్ అభ్యర్థులు పాల్గొన్నారు

## ఎకరంలోపు రైతులకు కూడా రైతు కూలీ భృతి చెల్లించాలి

*రాజాపేట, జనవరి 19 ప్రభాతవార్త*

భూమిలేని వారితో పాటు ఎకరంలోపు ఉన్న రైతులందరికీ వ్యవసాయ రైతు కూలీ భృతి 12 వేల రూపాయలను చెల్లించాలని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్రా రెడ్డి కోరారు. ఆదివారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రాం రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, కురారం భాస్కర్, బుడిగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షులు చింతల రాజు, తదితరులున్నారు.

## దీక్ష శిబిరం తొలగించడం పట్ల రైతు జేఏసీ వినూత్న నిరసన

*రాజాపేట, జనవరి 19 ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని గాందేయ మార్గంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న రైతు జేఏసీ ని భయభ్రాంతులకు గురి చేస్తూ దీక్షా శిబిరం పోలీసులచే తొలగింప చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఎంతవరకు న్యాయమని రాజపేట మండల రైతు జేఏసీ ప్రశ్నించింది. ఆదివారం రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రిలే దీక్ష చేస్తున్న రైతు దీక్ష శిబిరాన్ని తొలగించడం సబబు కాదన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్ల ఐలయ్యకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. సాగునీరు వచ్చేవరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు. రాజపేట పై భాగాన గోదావరి నది జలాలు పాడుతున్నాయని తమ చెరువులు మాత్రం బోసిపోయాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మల్ల గూడెం, సింగారం, పాము కుంట, రాజపేట, కురారం, జాల, పారుపల్లి గ్రామాల్లో చెరువులు నింపేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తిరుమలేష్, జస్వంత్, సిద్ధులు, భాస్కర్, రాజు, శంకర్,లింగం,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా మంచినీటి పైపు పగిలి వృధాగా పోతున్న నీరు

*రాజపేట, జనవరి 19 ప్రభాతవార్త*

రాజపేట మండలం సింగారం గ్రామంలో ఆరు నెలల క్రితం మంచినీటి పైపు పగిలి నీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను జిల్లా కలెక్టర్ కు మీడియాకు పంపి చర్యలు తీసుకోవాలని కోరారు. పదవ వార్డులో బోనాల కనకయ్య ఇంటిముందు మంచినీటి పైపు పగిలిందని గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు బురదమయంతో పాటు వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు

## రైతు భరోసా సర్వేను పరిశీలించిన తహసిల్దార్

*తుర్కపల్లి ,జనవరి 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను తహసిల్దార్ దేశ నాయక్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ ఏవో ఉమాశ్రీ, ఏఈఓ పృథ్వి ,పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రేపటినుండి నాలుగు పథకాల అమలుకు రాజపేట మండలంలో గ్రామసభలు

*రాజాపేట, జనవరి 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాల అమలు కోసం ఈనెల 21వ, తేదీ మంగళవారం నుండి నాలుగు రోజులపాటు రాజపేట మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రాజపేట మండలం ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ప్రజాపాలన నుండి వచ్చిన దరఖాస్తులు ఇతర పెండింగ్ దరఖాస్తులను పరిశీలించినట్లు 21వ, తేదీ నుండి 24వ, తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రవేశపెట్టనున్నట్లు, పారదర్శకంగా సర్వే జరిగినట్లు చెప్పారు. అట్టి పరిశీలన జాబితాతో గ్రామసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 21వ తేదీన మంగళవారం కాల్వపల్లి తహసిల్దార్ దామోదర్ టీం లీడర్ గా, లక్ష్మక్క పల్లి గ్రామపంచాయతీ వద్ద ఎంపీ ఓ ఆవుల కిషన్, బూరుగుపల్లి గ్రామసభ ఎంపీడీవో నాగవేణి టీం లీడర్ గా, రేణిగుంట గ్రామసభ ఏవో పద్మజ టీం లీడర్ గా, దూది వెంకటాపురం గ్రామసభ అసిస్టెంట్ డైరెక్టర్ శాంతి నిర్మల టీం లీడర్గా, కొత్తజాల లో గ్రామసభ మండల విద్యాధికారి చందా రమేష్ టీం లీడర్గా 21 తేదీ 6 గ్రామపంచాయతీలలో నిర్వహించనున్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఉచిత హెల్త్ క్యాంపు

*ఆలేరు జనవరి 19 ప్రభాతవార్త*



ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ జనగామ కింగ్స్ లైన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా న్యూరో జనరల్ స్కిన్ వివరాలు ఈస్ట్ గైనకాలజిస్ట్ పిల్లలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందించడం లైన్స్ క్లబ్ జనగామ క్విన్స్ లైన్స్ క్లబ్ జనగామ సూర్య వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ఆలేరు జనవరి 19 ప్రభాతవార్త*



అలేరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 198990 సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఇమిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. 35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నాము. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. తమకు విద్యను బోధించిన సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ....నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. మాకు విద్యను నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

*తుర్కపల్లి, జనవరి 19 ప్రభాతవార్త*

బంజరుల ఆరాధ్య దైవమైన సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రీకాంత్ నాయక్ అన్నారు. ఆదివారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సెలవు దినం ప్రకటించేందుకు కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు నరేందర్ నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, రమావత్ వీరన్న నాయక్, దిరావత్ నవీన్ నాయక్, లావూరి సుమన్ నాయక్, గుగులోతు రాజేష్ నాయక్, బానోతు సందీప్ నాయక్, పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

# తొండ లో బి అర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబం

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు గొలుసుల మల్లయ్య ఏర్పాటు చేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా ధర్నా కార్యక్రమానికి బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నందున రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎస్. రఘునందన్ రెడ్డి, కొమ్మినేని సతీష్ కుమార్, తెట్టు భాస్కర్, దూపటి రవి, బర్ల వెంకన్న, నరోత్తం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గొలుసుల మల్లయ్య, భూతం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ లో చేరిక

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

కార్మిక చట్టాలను రద్దుచేసింది చేసేందుకు కేంద్ర, ప్రభుత్వం ప్రయత్నాలు చేశాడని వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్ష భవనంలో ఏఐటియూసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన టిప్పర్ లారీ డ్రైవర్లు 100 మందిని ఎఐటియుసి సంఘంలోకి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐటియుసి సాధించిన 42 కార్మిక చట్టాలను నరేంద్రమోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేశాడు. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను నిర్వీర్యం చేసి కార్మికుల పొట్ట కొట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలు, ఆదాని, అంబానీ సంస్థల



బాగు కోసం కార్మిక చట్టాలను సవరణలు చేయడంతో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియూసి పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎండి జానీ మియాను శాలువతో ఘన సత్కరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ గుగులోతు రాజారాం, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ గౌర అధ్యక్షులు చామల అశోక్ కుమార్, ఎండి జానీ మియా, గాలి కృష్ణ, తాళ్ల సైదులు, టిప్పర్ లారీ డ్రైవర్స్ నరేష్ నాగరాజు లింగస్వామి యాదగిరి కృష్ణ పాషా బ్రహ్మాచారి, సైదులు తదితరులు డ్రైవర్స్ పాల్గొన్నారు.

# రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి

*. నూతనకల్.. జనవరి 19*

.ఈనెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు మహా ధర్నాకు విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. రైతు మహా ధర్నాకు కార్యకర్తలు, రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ వస్త్రం నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగుళ్ళ వెంకన్న, లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశపంగు




మధు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాతులోతు నాగు నాయక్, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఉప్పుల వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 21న చలో నల్లగొండ మహాధర్నాను జయప్రదం చేయండి

*తుంగతుర్తి.జనవరి 20. ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఉదయం 11 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయలేదని. రైతు భరోసా లాంటి పథకాలు అమలు చేయాలని నిర్వహించే మహా ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గారు. ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి గారు. మాజీ ఎంపీలు. మాజీ ఎమ్మెల్యేలు జిల్లా



రాష్ట్ర నాయకులు పాల్గొంటారు కావున అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుగుండ గాని రాములు గౌడ్. గుండా గాని దుర్గయ్య. మల్లెపాక రాములు. గుడిపాటి వీరయ్య. ఉప్పుల నాగమల్లు. గోపగాని వెంక న్న కొండగడుపుల వెంకటేష్. బొజ్జ సాయి కిరణ్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయేతర భూమిని గుర్తించిన అధికారులు

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 831 లో వ్యవసాయేతర భూమి మెత్తం ఎ.19.38గుంటలుగా సర్వే అధికారులు గుర్తించామని తెలి పారు. ఈ కార్యక్రమంలో మం డల తహ సీల్దార్ బి.హరి ప్రసాద్ వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు మండల సర్వేయర్ అలెన్ జోసఫ్ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి పా ల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

*తిరుమలగిరి జనవరి 19 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలోని శ్రీరామ తాండకు చెందిన ధరావత్ ప్రేమ్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కును కోలా రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ లు ఆదివారం నాడు చెప్పిన అందజేశారు అతనికి మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి రూ. 60 వేలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో బాధిత కుటుంబసభ్యులకు అంద జేయడ ం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసు బయన్న పెద్ది రామ కృష్ణ గౌడ్ పలుగురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చివరి భూములకు సాగునీరు అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్ గంలోని మోతె, మునగాల, నడిగూడెం చివరి భూములకు సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని పలువురు రైతులు ఆదివారం హు జూర్‌నగర్ పర్యటనకు వచ్చిన భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 22ఎల్, 36 ఎల్ కెనాల్ ద్వారా మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు 20 పిల్ల కాలువలు దాటుకొని ఎస్ఆర్ఎస్పీ ద్వారా సాగునీరు రావాల్సి ఉండగా నీరందక రైతులు ఇబ్బందులు పడుతునా న్నమని అన్నారు. ఈ విషయంలో రామచంద్రాపురం గ్రామంవద్ద మూసీ బ్యాక్‌వాటర్ నుంచి ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ అడవెంల తిమ్మాపురం గ్రామం వరకు 4 కిలోమీటర్ల పంపింగ్ చేస్తే మోతె, మునగాల, నడిగూడెం మండలాలతోపాటు చివ్వెంల, ఆత్మకూర్, పెన్‌పహాడ్ మండలాల రైతుల వ్యవసాయ భూములకు నీరంది పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వపరంగా ఎన్నో రైతు సంక్షేమ పథకా లు, లిఫ్టులు మంజూరు చేసి రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరగా ఈ విషయంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొ చ్చి అధికారుల సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు మిరెడ్డి, షేక్ సైదా, గాంధీ, రావ ూరావు, కిషన్‌రావు, కోలా లింగయ య్య, నాగమ ల్లయ్య, జానయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 23 న ప్రారంభం కాను న్న జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్స వాలపై ఆయన ఆదివారం రోజున హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా ,మిర్యాలగూడ శాసనసభ్యులు బి. లక్ష్మరెడ్డి, జిల్లా కలెక్టర్ నందలాల్ తేజ పవార్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దర్గాలపై పెరుగుతున్న దాడులు హేయమైనవి గా ఆయన అన్నారు. అజ్మీర్ దర్గా వంటి ప్రార్థనా స్థలాలను వివాదాస్పదం చేసేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న యత్నాలను ఆయన ఖండించారు. సూఫీ సంతుల పరస్పర సాంప్రదాయాలను పాటించే తెలంగాణ వైఖరిని కొనియాడారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన “జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్“ ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు తెలంగాణ పాలనకు మార్గనిర్దేశం చేస్తున్నాయని చెప్పారు. “మహాత్మా గాంధీ యొక్క లౌకిక దృష్టి మరియు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మతం, కులం లేదా ప్రాంతానికి అతీతంగా ప్రతి వ్యక్తి హక్కులను పరిరక్షిస్తున్నాయి“ అని వ్యాఖ్యానించారు. జన పహాడ్ సైదులు దర్గాకు తన వ్యక్తిగత అనుబంధాన్ని ఉద్ఘాటిస్తూ, ఈ దర్గాను అన్ని మతాల ప్రజలు ఆరాధిస్తారని అన్నారు. దర్గా అభివృద్ధి నిప్రస్తావిస్తూ, అవిభజిత ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా విధులు నిర్వహించినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 60 లక్షలు కేటాయించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో అతిథి గృహాలు, నీటి ట్యాంకులు, సాండల్ ఖానా, సీసీ ఫ్లోరింగ్, మస్జిద్ షెడ్లు మరియు ఇతర సౌకర్యాలు నిర్మించామన్నారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్ర మంత్రిగా ఆయన రూ. 1.11 కోట్లు అదనంగా మంజూరు చేసి, డ్రైనేజ్ వ్యవస్థలు, బోరు మోటార్లు, దర్గా చుట్టూ సీసీ రోడ్లు మరియు యాత్రికులకు సౌకర్యాలు మెరుగుపరిచినట్లు ఆయన వెల్లడించారు. జన పహాడ్ సైదులు దర్గా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. జన పహాడ్ సైదులు దర్గాలో జరిగే ఉర్స్ వేడుకలు రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తాయి. ఈ సంవత్సరం ఉత్స వాలు జనవరి 23 నుండి 25 వరకు జరగనున్నాయి, భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ఈ సంవత్స రపు ఉర్స్ కోసం ప్రభుత్వం రూ. 30 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది పూర్వపు బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన రూ. 12 లక్షల కంటే ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు. దర్గా నిధులు కోర్టు కేసు కారణంగా నిలిపివేయబడినందున ప్రభుత్వం అందించిన సహాయం ఈ వేడుకలకు కీలకమని వివరించారు. సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు ముందడుగు వేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

*బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రత్యేక అధికారి సుభాషిని, ఆర్డిఓ ఎం. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో ఆదివారం వ్యవసాయ సాగు చేయని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని అన్నారు. రాష్ట్రంలో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చివరి వ్యక్తికి అందే వరకు రేషన్ కార్డులు పంపిణీ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. కొత్త రేషన్ కార్డుల వెరిఫికేషన్ లిస్టులో పేర్లు రానివారు ఇలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని తెలిపారు. కులగల, సోసియా ఎకనామిక్



సర్వే, వెరిఫికేషన్ లిస్ట్ ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని, వెరిఫికేషన్ లిస్టులో పేర్లు రానిపక్షంలో గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందజేయన్నట్టు తెలిపారు. ఎవరు కార్డు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఇన్స్పిరేషనల్ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న నిర్మల

*బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:*



శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా ఉమెన్ ఇన్స్పిరేషన్ అవార్డుకు మండలంలోని మగ్దుంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎంపికయ్యారు. హైదరాబాదులో భాస్కర ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో పాఠశాలకు చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు వి. నిర్మల సినీ హీరోయిన్ కవిత చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు. అవార్డు ఎందుకోవడం పట్ల తోటి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు

## మది నిండా సంతోషం అపూర్వ సమ్మేళనం

*బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:*



ఎక్కడెక్కడ నుంచో వచ్చిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సంబరం అంబరాన్ని తాకింది. ఒకరినొకరు అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. నాటి సంగతుల్ని గుర్తుతెచ్చుకొని ఆనంద డోలికల్లో మునిగితేలారు. బీబీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 2001 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 24 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమ్మేళనం ఘనంగా జరిగింది. మంచాల రవికుమార్, సత్యనారాయణ, రావుల నవీన్ కుమార్, సురేష్, లావణ్య, సునీల్, సరిత, ఉమారాణి, షబానా, రవికుమార్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మండల అభివృద్ధికి నిరంతరం కృషి

*మఠంపల్లి జనవరి 19 ప్రభాతవార్త:*



మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు 10 కోట్లతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని గతంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని లిఫ్టులు రోడ్లు సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనేక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ నిరంతరం ఉంటుందని ప్రజలు ప్రజలు గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ సింగారపు అరుణా సైదులు కొండేటి రాంరెడ్డి వెంకటప్పయ్య ఆదూరి కిషోర్ రెడ్డి మా లోతు సక్రు నాయక్ బచ్చులకూరి బాబు వల్లబ్ దాస్ మహేష్ నవీన్ నాయక్ అప్పారావు బాబు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

*హుజూర్ నగర్ రూరల్ , జనవరి 19 , ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు, సాగునీరు , త్రాగునీరు, విద్య ,వైద్యం, విద్యుత్తు అందిస్తూ అభివృద్ధి చేయడమే అందించడమే తన లక్ష్యం అని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు . ఆదివారం హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి నుండి గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు వరకు రూ 26 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు లింగగిరిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తో కలిసి శంకుస్థాపన చేశారు . అనంతరం అమరవరం నుండి పాలకవీడు మండలం అలింగాపురం వరకు రూ 23 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు అమరవరం గ్రామంలో శంకుస్థాపన చేశారు . ఈ సంధర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ లో నిర్మిస్తున్న ఇళ్ల కాలనీ ని అన్నీ రకాల మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలోనే ఆదర్శకాలనిగా తీర్చిదిద్దటానికి పదేళ్లుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు . రెండు నెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పట్టణంలో ని వారికే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదవారికి కూడా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు . అందుకు అర్హుల ఎంపిక నెలరోజుల్లో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 13 కిలోమీటర్ల రోడ్డు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ రోడ్డు వలన లింగగిరి, సర్వారం, గానుగబండ, సీతారామపురం , కొండాయగూడెం ,గానుగబండ,పరెడ్డి గూడెం గారకుంట తండా మిగిలిన చిన్న చిన్న తండాలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. రానున్న వేసవికాలం వరకు రోడ్డు నిర్మాణంలో మేజర్ పనులు పనులు పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు . నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదని అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఛైర్మన్ నిజాముద్దీన్ , మాజీ ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి , దొంగరి వెంకటేశ్వర్లు , అరుణ్ కుమార్ దేశముఖ్, మాజీ ఎంపిపి గుడెపు శ్రీనివాస్, పెండెం శ్రీనివాస్, చెలమల రాఘవయ్య , ఆర్అండ్ బి ఈఈ సీతారామయ్య, డీఈ, ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి , ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ రెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటు

*మోతె.. జనవరి19 ప్రభాతవార్త..*



మండలంలోని నరసింహాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం సత్యనారాయణ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పి.పుల్లారావు, మండల నాయకులు పులి ఈదయ్య గౌడ్, మామిడి వెంకటేశ్వర్లు, వేలుగు వీరన్న, అర్వపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న క్రీడలు

*.నాగారం జనవరి 19 ప్రభాతవార్త*



ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రమ్మ జ్ఞాపకార్థం గా నిర్వహించిన గ్రామీణ స్థాయి క్రీడలు ఆదివారం ముగియనున్నట్లు మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న తెలిపారు. చివరి రోజు క్రీడల్లో భాగంగా క్యారం చెస్ స్కిప్పింగ్ కుర్చీలాటలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుంది అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబయ్య సైదులు సోమయ్య సత్తయ్య చిరంజీవి భద్రయ్య వెంకన్న అంజి బాలస్వామి పండు అనిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకై గ్రామ సభలు

*నాగారం జనవరి 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకై గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కే మారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కు సంబంధించి పైన చూసిన తేదీలలో గ్రామ సభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామ సభకు హాజరై వారి యొక్క పథకాలకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సాగునీటి సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

*చౌటుప్పల్, జనవరి 19 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలానికి సాగునీటిని అందించి తూప్రాన్‌పేట, మల్కాపురం, ఖైతాపురం, ముకుదోనిబావి, ఎల్లగిరి, అంతమ్మగూడెం, కొయ్యలగూడెం, డి.నాగారం, పీపల్‌పమాడ్, అల్లాపురం, ధర్మోజిగూడెం, లక్కారం, తంగడపల్లి, చింతలగూడెం, దామెర గ్రామాలకు సాగునీరు అందించాలని, ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సాగునీటి సాధన కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎల్లగిరిలో సమావేశమైన ప్రతినిధులు కార్యాచరణపై సమీక్షించారు. సమావేశంలో జల సాధన పోరాట సమితి నాయకులు కట్టా భవంతరెడ్డి, మెట్టు సుదర్శన్‌రెడ్డి, గోపి సుధాకర్, బూర్గు కృష్ణారెడ్డి, తడక మోహన్, బూడిద జగన్‌మోహన్‌రెడ్డి, బూడిద దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.



## అనారోగ్య బాధితులకి ఆర్థిక చేయుత వలిగొండ

*జనవరి 19 ప్రభాతవార్త :*

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు గంగాధారి నరసింహ అరవరోగ్యానికి గురికాగా ఆదివారం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ముద్దసాని.కిరణ్ కుమార్ రెడ్డి అతన్ని పరిమార్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి, పాల సంఘం చైర్మన్ బిక్షపతి, మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, విష్ణు చారి, షేక్ మోలానా, ముద్దసాని వెంకటరెడ్డి, కుమార్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు

*ఆత్మకూరు(ఎం) జనవరి 19 ప్రభాతవార్త:*

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మందుల రామయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం మృతి చెందాడు. వారి కుటుంబాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందుల రామయ్య సిపిఐ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ వారి కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి, పంజాల చంద్రమోళి,పంజాల ఆంజనే యులు ,మల్లేశం,మారుపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం) జనవరి 19 ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన గట్టు శ్రీను తల్లి గట్టు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది.వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎమ్ పి టి సి యాస కవిత ఇంద్రా రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000వేల రూపాయలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి విషయం తెలుసుకుని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తి తో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆధ్వర్యంలో రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సహాయంను వేరువేరుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరే భిక్షపతి,కోరే వెంకన్న,నాతి రాజు,సోలిపురం పద్మ ,అబ్బసాయిలు,గంధమల్ల జగన్,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, హైమద్,గట్టు శేఖర్,ఎలిమినేటి తిరుమల్ రెడ్డి,గట్టు ఎల్లయ్య,గట్టు శ్రీరాములు, బూడిది స్వామి, బొబ్బలపద్మారెడ్డి, గరిదాసు లింగయ్య,మేడే యాదయ్య, జేరిపోతుల వెంకన్న, ఇంజమూరి నరసింహ,కానుకుంట్ల ముత్తయ్య,గట్టు శ్రీను వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసిం హచారి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,పి ఎ సి ఎస్ డైరక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు నాగం లక్ష్మారెడ్డి,దొంతరబోయిన భాస్కర్, రంగ స్వామి,ఎలగంధుల శ్రీను,ఎలిమేనేటి శ్రీనివాస్,ఉగ్గే నరేష్, వేముల నరసింహ రావు,గట్టు శేఖర్, కొంగరివిద్యాసాగర్, గట్టు రాజు,అబ్బాస్,గంగారపు.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, జనవరి 20 ప్రభాతవార్త:*

అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామా మాజీ సర్పంచ్ వేంపల్ల రజితనర్సిరెడ్డి తల్లి యంపల్ల అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ ఆదివారం బోడ్డుగూడెంలోని వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట భారాస మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ మార్కెట్ ఛైర్మన్ మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి చౌగొని సత్యం గౌడ్, జిల్లా నాయకులు శ్రీరాముల అయోధ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఇమ్మానియేల్, మాజీ ఉపసర్పంచ్ చుక్క బాబు, నాయకులు చుక్క ప్రభాకర్, చుక్క సందీప్, నాగేష్, రాజారత్నం, నరసింహ తదితరులు ఉన్నారు.

## పోత్నక్ రోజా అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

*భువనగిరి రూరల్ జనవరి 19 ప్రభాతవార్త*

:పీసీసీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా మరణించడంతో ఆదివారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని అమే భౌతికాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అమే కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండీ అవైస్ చిస్తీ, మహిళ యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పీసీసీ డెలిగేట్ తంగెళ్ల పల్లి రవికుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్ర రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి,కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*గుండాల ,జనవరి 19 ప్రభాతవార్త :*

మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గనగాని వెంకన్న గౌడ్ తండ్రి గనగాని బందగిరి ఇటీవల చనిపోవడంతో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు ..అలాగే అదే గ్రామానికి చెందిన నల్ల అప్పారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు,మరణించిన వనమోజు సందీప్ కృష్ణ తండ్రి వనమోజు శ్రీధర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి ,నాయకులు కోల్కొండ రాములు, గోపాల్ దాస్ వెంకన్న, పిట్టల పూర్ణచందర్, వీరమల్ల సోమన్న, శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి ,అట్ల రంజిత్ రెడ్డి, కారు పోతుల సాయి ,నరేష్, జటంగి రాజు ,అన్నపర్తి బిక్షం ,కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను ప్రమర్శించిన మాజీ ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం) జనవరి 19 ప్రభాతవార్త*

:మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో కొత్తపెల్లి అబ్బయ్య , కొమర్సెట్టి శంకరయ్య ఇటీవల చనిపోవడంతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్,జిల్లా నాయకులు కోరే భిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జల శంకరయ్య,పల్లెపాడు సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, ఆకుల వెంకయ్య,లక్కర్స్ సత్యనారాయణ మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు,వడ్డెబోయిన సుధాకర్, మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,మచ్చ నాగేష్,ఇందూరి దశరథ,నెల్లుట్ల నరేష్, జంపాల మచ్చ గిరి, సుంకర రాములు, కొత్తపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర 4 మహాసభను జయప్రదం చేయండి

*మోత్కూర్ జనవరి 19 ప్రభాతవార్త.*

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ కోరారుపార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఆదివారం రోజున విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఈ మహాసభలకు ముఖ్య అతిథితులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ గారు, బీ వి రాఘవులు గారు హాజరు అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాకుండా, శాస్వత ప్రాతిపాధికన పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదలందరికి అందేవిధంగా ఈ పథకాలు అమలు చెయ్యాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారేంటి అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, పాలనలో కానరావడం లేదని, గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తుందని విమర్శించ్చారు. ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలలో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన ప్రజా ఉద్యమాలు, సాధించిన విజయాలు మహాసభలో చర్చించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని, తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, చిప్పలపల్లి మల్లమ్మ, ఎల్లారెడ్డి, అంజిరెడ్డి, బిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదవారు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రజలు హాస్పిటల్ లో అవకాశం లేనివారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులను అందిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆరోగ్యం పట్ల పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని తెలియజేశారు. నాలుగు లక్షల 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చెక్కులు తీసుకున్న వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము ఏప్పుడు రుణపడి ఉంటామని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మాకు అందేలా కృషి చేసిన పటేల్ రమేష్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, గట్టు శ్రీను,వల్దాస్ దేవేందర్, అరవింద్ రెడ్డి, ధరావత్ వెంకన్న, కరుణాకర్, తండు శ్రీను, బైరబోయిన శ్రీనివాస్,యాట వెంకన్న, యాట ఉపేందర్,పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు అవగాహన సదస్సు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు . రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్త బస్టాండ్ వద్ద ట్రిపుల్ రైడింగ్ పై ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదల గురించి వాహన చోదుకులకు వివరించారు. త్రిపుల్ రైడింగ్ చెయ్యడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. యువత లక్ష్య సాధన వైపు గురి ఉండాలని అన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుం డా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు, పాదచారులు నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఫోటో గ్రాఫర్స్ అభ్యున్నతికి కృషి చేస్తాం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 19, ప్రభాతవార్త:*

ఫోటో గ్రాఫర్స్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున కృషి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పిఆర్ జి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి బిమిడి మాధవరెడ్డి లతో పాటు రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్, వివిధ జిల్లాల ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదట జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఫోటో గ్రాఫర్ సృష్టికర్త డాగురె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె హుస్సేన్ నూతన జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చిల్ల హరి రేడ్డి, కోశాధికారి తునికి దశరథ, మరియు జిల్లా కమిటీ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షులు, కోశాధికారి ఫోటో గ్రాఫర్స్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఫోటో గ్రాఫర్స్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కు



తాగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నూతన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రామన్నపేట కు చెందిన ఫోటో గ్రాఫర్ మిర్యాల రామకృష్ణ ఇటీవల మృతి చెందడంతో కుటుంబ భరోసా కింద మంజూరైన ఒక లక్ష అరవై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. జిల్లా కమిటీ తరుపున ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, కుటుంబ భరోసా ఇంచార్జ్ బొల్లురి నాగరాజు, క్రమ శిక్షణ కమిటీ బినూ జగదీష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్పల రెడ్డి, ఏశాల శారద, గౌరవ అధ్యక్షులు బొమ్మగోని గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలువేరు ప్రవీణ్ కుమార్, వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండలల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షల ఫలితమే భారత రాజ్యాంగం

### పూర్తిస్థాయి అమలుకు పోరు సాగించాలి

### ప్రొఫెసర్ కోదండరాం

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట*



భారత స్వాతంత్ర సంగ్రామ ఆకాంక్షల ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని ఆ భారత రాజ్యాంగ పూర్తిస్థాయి అమలు కోసం మరో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి అధ్యక్షులు శాసన మండల సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు సూర్యాపేట లో ఆదివారం పౌర ప్రజాస్వామిక వేదిక నిర్వహించిన 75 ఏళ్ల భారత రాజ్యాంగం గమ్యం గమనం సెమినార్లో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ భారత రాజ్యాంగం ప్రతి ఆర్టికలు ఎంతో శాస్త్రీయంగా ఎంతో మేధో మదణంతో చర్చలు జరిపి తయారు చేసుకున్నదని ఆయన అన్నారు. నేడు దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందుబాటులోకి తేవడం కొరకు ఇచ్చిన ఒక అల్టిమేటమే భారత రాజ్యాంగం అని ఆయన అన్నారు. కొంతమందికి ఈ రాజ్యాంగం జీవన ఆధార గ్రంథమైతే అవినీతి పాలకులకు ఇది ప్రతిబంధకంగా మారిందని అందుకనే ఈ అవినీతి పాలకులు రాజ్యాంగం మార్చటానికి కుట్రలు పన్ను తున్నారని ఆయన విమర్శించారు .భారత రాజ్యాంగం జీవించే హక్కుతో పాటు అన్ని రకాల స్వేచ్ఛను రాజకీయ ఆర్థిక సమానత్వాన్ని వాగ్దానం చేసిందని ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అని పిలుపునిచ్చారు. మరొక వక్త సెంటర్ ఫర్ దలిత్ స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్కరికు సంబంధించిన వ్యక్తి కాదని భారత దేశ చారిత్రక పరిణామాలను వివిధ రకాల వ్యవస్థలను అధ్యయనం చేసి భారత ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం నిర్మించారని అన్నారు .ఈరోజు అన్ని సెక్షన్ల ప్రజానీకం అనుభవిస్తున్న ఓటు హక్కు అనేది అంబేద్కర్ ఎంతో సాహసంతో కొట్లాడి రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి అంశం అని ఎవరు మర్చిపోకూడదని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆర్టికల్ 3 మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మర్చిపోరాదు అన్నాడు . మండల్ కమిషన్ లాంటి కమిషన్లను ఏర్పాటు చేసుకునే అవకాశం రాజ్యాంగం కల్పించింది కాబట్టి ఈరోజు బీసీ రిజర్వేషన్లు ఈమేర కన్నా అమలవుతున్నాయని ఆయన అన్నారు. భారత ప్రజలకు ప్రధానంగా అణగారిన వర్గాలకు దేశ ఆర్థకాభివృద్ధికి భద్రతకు భారత రాజ్యాంగం పెద్ద రక్షణ కవచం అని అన్నారు. మరొక వక్త నల్సార్ న్యాయ శాస్త్ర ఆచార్యులు మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం కంటే ముందు ఉన్న అన్ని శాస్త్రాలు కులాన్ని మతాన్ని ప్రజలను వేరు చేసినట్టుగా ఉన్నాయని భారత రాజ్యాంగం మాత్రమే ప్రజలందరూ ఒకటేనని సమానత్వమే లక్ష్యమని భారత రాజ్యాంగ పీఠిక ద్వారా ప్రకటించడమే గొప్ప విప్లవం అని అన్నారు భారత రాజ్యాంగాన్ని యధాతథంగా నిజాయితీతో అమలు చేస్తే దేశంలో ఉన్నటువంటి అన్ని అంతరాలు తొలగిపోతాయని ప్రజల మధ్య లౌకిక, సౌభాతృ త్వ ,సామాజిక ,ఆర్థిక రాజకీయ సమానత్వం ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జునుని మాట్లాడుతూ రానున్న కాలంలో ఈ సాంప్రదాయక రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు మేనిఫెస్టోలను కాలనీ రాజ్యాంగం అమలు అనే ఒక ఏకైక మేనిఫెస్టో తోటే తెలంగాణ కానీ ఇతర జాతీయ రాజకీయాలు కానీ కొనసాగాల్సిన అవసరం ఉందని దాని ద్వారా మాత్రమే అవినీతి రహిత పాలనతో కూడుకున్న భారతదేశాన్ని నిర్మించవచ్చని అన్నారు ఈ సమావేశానికి తండు నాగరాజు గౌడ్ కిరణ్ ముదిరాజ్ కొంచెం చంద్రకాంత్ మచ్చలకు గోపి అధ్యక్షుడు వర్గంగా వ్యవహరించారు ఇంకా ఈ సెమినార్లో పెద్ద ఎత్తున యువత విద్యావంతులు డాక్టర్లు న్యాయవాదులు పాల్గొన్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధికి పాటుపడదాంమలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి పాటుబడదామని తెలంగాణ జన సమితి అధ్యక్షులు శాసనమండ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. కొండేటి వేణుగోపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ విద్యార్థి యువజన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వేణుగోపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల బలిదానాల ఫలితంగా ప్రజా పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గత పది సంవత్సరాల కాలంలో అమరవీరుల త్యాగాలను కెసిఆర్ పట్టించుకోలేదని వాళ్ళకి తగిన గౌరవం గుర్తింపు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల ఆశయ సాధన కొరకు ముందుకు కొనసాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జునులు బైరి రమేష్ నాయకులు, బొడ్డు శంకర్ జాటోత్ శీను, కో ల్లు కృష్ణారెడ్డి వినయ్ గౌడ్, సూర్యనారాయణ, ఏనుగు మధుసూదన్ యాకోబు రెడ్డి ,సతీష్ ఫరీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### కీసర సంతోష్ రెడ్డి

*మోతె.జనవరి 19 ప్రభాతవార్త.*


.గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు . ఆదివారం మండల పరిధిలోని మామిల్లగూడెం, విబలాపురం ,రాంపురం,గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల నుండి సిసి రోడ్ నిర్మాణ పనులకు 15 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు,మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు, పాల్గొన్నారు



## అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల జారీ

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,జనవరి 19 ప్రభాతవార్తలు :*



రేషన్ కార్డు దరఖాస్తులు గ్రామ సభల్లోనూ తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని ,ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తుసమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



*..నూతనకల్.. జనవరి 19 ప్రభాతవార్త.*

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాలపై విచారణ చేసిన జాబితాలను,ఏ విధంగా విచారణ చేస్తున్నారనే విషయాలను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలకు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అవగాహన కల్పించాలని, సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సర్వే అధికారులకు సూచించారు. రైతు భరోసాకు వ్యవసాయ యోగ్యం కానటువంటి భూములను కేటగిరీల వారిగా గుర్తించి అట్టి జాబితాను అభ్యంతరముల కొరకు గ్రామ సభలలో ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించిన తర్వాతనే తదుపరి చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 20 రోజులు పని దినములు కలిగి వచ్చిన జాబితాలపై భూమిలేని నిరుపేదలకు ఇట్టి పథకమును వర్తింపజేయుటకు విచారణ చేసిన జాబితాను గ్రామసభల యందు చదివిన అనంతరం ప్రభుత్వానికి నివేదించాలని, కొత్త రేషన్ కార్డులు జారీ చేయుటలో సామాజిక, ఆర్థిక, కుల, గణన ద్వారా వచ్చిన జాబితాలలోని పేర్లను విచారణ చేయాలని, మీసేవ ద్వారా వచ్చిన కుటుంబ సభ్యుల నమోదులపై కూడా విచారణ చేయాలని, ప్రజా పాలన సభల యందు ఇచ్చిన దరఖాస్తులన్నింటిని విచారణ చేయాలని, ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉండి రేషన్ కార్డు గురించి దరఖాస్తు చేయాలనుకున్నట్లయితే గ్రామ సభల యందు, మండల కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు అర్హత కలిగి జాబితాలో పేరు లేనట్లయితే వారు కూడా గ్రామసభల యందు, ప్రజాపాలన సేవా కేంద్రాల యందు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 73, 145 లలో లేఅవుట్, వ్యవసాయ యోగ్యం కానటువంటి భూములను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారి జానయ్య, పంచాయతీ కార్యదర్శి శర్మ, గంగరాజు ఆర్ ఐ లు, సర్వే టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.